
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
తిరుపతి
జిల్లా వార్తలు
గురువారం 17 అక్టోబరు 2024









తిరుపతి నగరం వర్దవిశ్వనాథనగర్‌లో ఇంట్లోకి చేరిన వర్షపునీరు - బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెస్ట్‌వరత్తూరులో నీటమునిగిన వరిపంట - బకింగ్‌హామ్ కెనాల్ వరదనీరు తమ గ్రామాలపైకి రాకుండా తమ సొంత ఖర్చుతో గోవిందపల్లిపాళెం సముద్రంవద్ద ముఖద్వారం పూడిక తీయిస్తున్న మత్స్యకారులు



ముసురు

- రోజంతా నిలకురిసిన వాన
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- తిరుపతి-చెన్నై గరుడాద్రి రైలు రద్దు

తిరుపతి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా జిల్లావ్యాప్తంగా బుధవారం ముసురువాన పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తిరుపతిలో వర్షపు నీటి ఉధృతికి డ్రైనేజీ కాలువలు పొంగడంతో రోడ్లన్నీ నీట మునిగాయి. తిరుచానూరులో కబ్జాదారులు పెద్ద చెరువుకు గండికొట్టడంతో అనేక కాలనీలు, అపార్టుమెంట్లలోకి నీరు ప్రవేశించింది. పెళ్ళకూరు మండలం పునబాక దళితవాడలో పూరిల్లు నీట మునిగింది. జిల్లాలోని 52 లోతట్టు ప్రాంతాల నుంచీ 1183 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. బుధవారం ఉదయం తిరుపతి నుంచీ చెన్నైకి వెళ్ళాల్సిన గరుడాద్రి ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేశారు. పరిస్థితి ఇలాగే వుంటే గురువారం కూడా రద్దయ్యే అవకాశముంది.

చెరువులు, రిజర్వాయర్లలోకి చేరుతున్న నీరు

జిల్లాలో 2446 చెరువులుండగా వాటిలో ఐదు నిండిపోయి కలుజులు పారుతుండగా మరో పది దాదాపుగా నిండాయి. 70 శాతం 32, 50 శాతం 136, మిగిలిన 2265 చెరువులు పాతిక వంతు నిండాయి. కండలేరులో 68 టీఎంసీలకు గానూ 33.15 టీఎంసీల నీరు చేరింది. 5600 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతుండగా 345 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కాళంగిలో 0.240 టీఎంసీలకు గానూ 0.078 టీఎంసీల నీరుండగా 1388 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతోంది. అరణియార్‌లో 1.85 టీఎంసీలకు గానూ 0.682 టీఎంసీల నీరు వుండగా 1660 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతోంది.



కాళంగి నదిలో మట్టి రోడ్డు కొట్టుకుపోతే దిగ్బంధంలో చిక్కుకుపోతామంటూ కేవీబీపురం మండలం పూడి గ్రామాల ప్రజల ఆవేదన

వాగుల ఉధృతితో ఆగిన రాకపోకలు

తిరుపతి రూరల్ మంగళం కేబీఆర్ నగర్ వద్ద వర్షపు నీటి ఉధృతికి కల్వర్టు కొట్టుకుపోయి రాకపోకలు స్తంభించాయి. శ్రీకాళహస్తి- ముచ్చివోలు, పాలచ్చూరు వద్ద పులికాలువ, ఓజిలి మండలం నెమళ్ళూడి-పున్నేపల్లి నడుమ, సూళ్ళూరుపేట మండలం ఇలుపూరు-మంగలంపాడు మధ్య కాజ్‌వేలపైకి నీళ్లు చేరడంతో రాకపోకలు ఆగాయి. పెళ్లకూరు మండలం కలవకూరు వద్ద స్వర్ణముఖి నదిపై భారీ చెక్ డ్యామ్ నిండిపోయి వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలకు బ్రేక్ పడింది. పుత్తూరు మండలం రాచపాలెం మార్గంలో అండర్ బ్రిడ్జి నీట మునగడంతో రాకపోకలు ఆగాయి. పుత్తూరు మండలం తొర్రూరు-పైడిపల్లి.. పిళ్ళారిపట్టు కాజ్‌వేలపైకి వరద నీరు చేరింది.

6500 ఎకరాల్లో నీట మునిగిన పంటలు

జిల్లాలో మొత్తం 6500 ఎకరాల్లో వివిధ పంటలు నీట మునిగాయి. 187 ఎకరాల్లో వరి నారు.. 5477 ఎకరాల్లో 20 రోజుల కిందట నాటిన వరి.. 782 ఎకరాల్లో దుబ్బు దశలో వున్న.. మరో పాతిక ఎకరాల్లో కోతకు సిద్ధంగా వున్న వరి పంట దెబ్బతింది. 10 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది.

పులికాట్ వద్ద తీరం దాటనున్న వాయుగుండం

తిరుపతి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం పులికాట్ వద్ద (సూళ్లూరుపేట- తమిళనాడులోని పొన్నేరి మధ్య) తీరం దాటే అవకాశముంది. తీరం దాటాక జిల్లాకు భారీ వర్షాలతో పాటు మెరుపు వరదలు సంభవించే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ ప్రాంతానికి చేరువగా ఉన్న తడ, సూళ్లూరుపేట, సత్యవేడు, వరదయ్యపాలెం, బీఎన్ కండ్రిగ, దొరవారిసత్రం, కేవీబీపురం మండలాలకు మరింత ముప్పు వుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ఈ ప్రాంతాలకు రప్పిస్తున్నారు. చెరువులు, వాగులకు గండ్లు పడే అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి 50 టిప్పర్లు, 50 వేల ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచారు. 143 చోట్ల పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బ తినడానికి ఆస్కారముందని భావించి 107 ఎక్స్‌కవేటర్లు, కూలిన చెట్లను తొలగించడానికి 53 మర రంపాలను సిద్ధం చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని 59 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించారు.

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆర్డీవో కిరణ్మయి ఆధ్వర్యంలో అధికారుల బృందం లోతట్టు ప్రాంతాలను సందర్శించి, కల్వర్టు, కాలువలు, కాళంగి నదిని పరిశీలించారు. పులికాట్ తీరం వెంబడి ఉండే గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు.

నేడూ విద్యాసంస్థలకు సెలవు

తిరుపతి విద్య, ఆంధ్రజ్యోతి: జిల్లాలోని విద్యాసంస్థలకు గురువారం కూడా సెలవు ప్రకటించారు. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ప్రకటనతో అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలలకు సెలవు ఇస్తున్నట్టు కలెక్టర్ వెంకటేశ్వర్ బుధవారం తెలిపారు.

'ఇండిగో' చెన్నైలో ల్యాండింగ్

రేణిగుంట, ఆంధ్రజ్యోతి: రేణిగుంట విమానాశ్రయంలో దిగాల్సిన ఇండిగో విమానం వాతావరణం అనుకూలించక గంటసేపు చక్కర్లు కొట్టి.. చెన్నై విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. బుధవారం ఉదయం హైదరాబాదు నుంచి వచ్చినప్పుడు ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ విమానంలోని ప్రయాణికులకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి తిరుపతికి పంపారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ విమానాలు కూడా గంటసేపు గాల్లో చక్కర్లు కొట్టి చివరకు.. రేణిగుంటలోనే సేఫ్‌ల్యాండ్ అయ్యాయి.

ఏర్పేడులో 10 సెంటీమీటర్ల వాన

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జిల్లాలో బుధవారం ఉదయం 8.30 నుంచి రాత్రి9గంటల వరకు నమోదైన వర్షపాతం వివరాలను అధికారులు ప్రకటించారు. ఏర్పేడు మండలంలో 103.4మి.మీ., పెళ్లకూరు 83.4, రేణిగుంట 80.6, శ్రీకాళహస్తి 70.8, వెంకటగిరి 69, దొరవారిసత్రం 66.8, తొట్టంబేడు 63.6, వడమాలపేట 63.2, నారాయణవనం 61, తిరుపతి అర్బన్ 54.8, తిరుపతి రూరల్ 51.2, పుత్తూరు 49.2, చిల్లకూరు 47.44, రామచంద్రాపురం43.8, డక్కిలి 41.2, చిల్లకూరు 38.6, సూళ్ళూరుపేట 37.4, పిచ్చాటూరు, ఎ ర్రావారిపాళెం, 36.2, బీఎన్‌కండ్రిగ 35.8, చంద్రగిరి 35.6, వాకాడు38.6. బాలయపల్లి 35.8, గూడూరు 33.4, చిన్నగొట్టిగల్లు 30మి.మీ. చిట్టమూరు 29.8 మి.మీ. చొప్పున పడింది. నగటు వర్షపాతం 43.9మి.మీ. నమోదైంది.



తిరుపతిలో..





రేణిగుంట మండలం గాజులమండ్యం పంచాయతీ కల్లూరు వంక కాలువలో నీటి ప్రవాహం వల్ల రోడ్డుకు ముళ్లకంప వేసిన అధికారులు - పుత్తూరు మండలం పైడిపల్లి కాజ్‌వేపై నీటి ప్రవాహం

మబ్బుల తోట

తిరుపతి నగరం ఇంత వగలుపోయేదీ..
ఈ కొండలు చూసుకునే! మబ్బులు కమ్మితే.. వాన కురిస్తే..
ఇక పట్టలేం. కపిలతీర్థం ఉరుకులు.. మాలాడగుండం
పరుగులు.. కనుమ దారిలో జలధారలు..
పచ్చని లోయల్లోకి జారి కవ్వించే మొయిళ్లు..
బుధవారంనాటి ఈ అందాలను ఆంధ్రజ్యోతి తిరుమల
ఫొటోగ్రాఫర్ కెమెరాలో పట్టి అందిస్తున్నారు.

\- తిరుపతి, ఆంధ్రజ్యోతి







ఆశలు ఆవిరై..!

- విషాదం మిగిల్చిన అమెరికా ప్రమాదం
- ఇద్దరు శ్రీకాళహస్తివాసులు, ఓజిలికి చెందిన ఒకరు దుర్మరణం
- మరో యువకుడి పరిస్థితి విషమం

తీవ్రంగా గాయపడిన సాయితేజారెడ్డి, మృతిచెందిన హరితారెడ్డిల ఫైల్‌ఫొటో






విలపిస్తున్న హరితారెడ్డి తల్లిదండ్రులు

శ్రీకాళహస్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పిల్లల చదువు కోసం పట్టణానికి వచ్చారు. వారి ఉన్నతిని చూసి పొంగిపోయారు. ఇంతలో వారి ఆశలు ఆవిరయ్యాయి. అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో శ్రీకాళహస్తికి చెందిన హరితారెడ్డి(27), శివ(30), మృతిచెందగా.. సాయితేజారెడ్డి (31) తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఓజిలికి చెందిన వీరి మిత్రుడు గోపి (30) కూడా అసువులు బాశారు.

తొట్టంబేడు మండలం చిట్టత్తూరుకు చెందిన ఉపాధ్యాయుడు డేగపూడి భాస్కర్ రెడ్డి, లత దంపతులు శ్రీకాళహస్తి పట్టణం బంగారమ్మకాలనీలో స్థిరపడ్డారు. వీరికి హరితరెడ్డి(27), తేజ కుమార్తెలు. కేవీబీపురం మండలం ఆదరం గ్రామానికి చెందిన రైతు చెన్ను బ్రహ్మానందరెడ్డి, సుగుణమ్మ దంపతులూ బంగారమ్మ కాలనీలోనే ఉంటున్నారు. వీరికి కుమార్తెతో పాటు కుమారుడు చెన్ను సాయితేజారెడ్డి(31) ఉన్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య బంధుత్వం కూడా ఉండటంతో 2022 ఫిబ్రవరి 11న సాయితేజారెడ్డి, హరితారెడ్డికి వివాహమైంది. భార్యతో కలిసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన సాయితేజారెడ్డి అమెరికాలోని టెక్సాస్‌లో స్థిరపడ్డారు. హరితారెడ్డి చెల్లెలి వివాహం కోసం ఆరునెలల క్రితం వచ్చి వెళ్లారు. మరో ఏడాదిలో ఉద్యోగానికి స్వస్తి చెప్పి శ్రీకాళహస్తిలోనే స్థిరపడాలని భావించేవారు. వీరిలాగే తొట్టంబేడు మండలం చిన్నకనపర్తి గ్రామానికి చెందిన న్యాయవాది రాజినేని రమేష్‌బాబు, శివకుమారి దంపతులు తమ పిల్లల కోసం శ్రీకాళహస్తిలోని దక్షిణ కైలాసనగర్‌కు వచ్చి స్థిరపడ్డారు. వీరికి శివ(30), లోకేష్ కుమారులు. శివ రెండేళ్ల కిందట బీటెక్ పూర్తిచేసి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పొందారు. చిన్నకుమారుడు లోకేష్‌కు విశాఖలో మెడిసిన్ సీటు రావడంతో రమేష్ నాయుడు దంపతులు వైజాగ్‌కు నివాసం మార్చారు. అమెరికాలో ఒకేచోట పనిచేస్తున్న సాయితేజరెడ్డి, శివకు ఓజిలి మండలం రాజుపాళేనికి చెందిన తిరుమూరు గోపి కూడా మిత్రులయ్యారు. ఒకే ప్రాంతానికి చెందిన వీరంతా సెలవురోజుల్లో కలిసి సంతోషంగా గడిపేవారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయితేజరెడ్డి, హరితారెడ్డి దంపతులతో పాటు శివ, గోపి కారులో విహారానికి వెళ్లారు.అమెరికా కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 6.45 గంటలకు తిరుగు ప్రయాణంలో.. దక్షిణ బాన్‌హోంకు ఆరుమైళ్ల దూరంలో వస్తుండగా వీరి కారు, మారో కారు ఢీకొన్నాయి. అవతలి కారులో ఉన్నఇద్దరు భారతీయ మహిళలు అక్కడికక్కడే మృతి చెందారు. వీరి కారులో మంటలు వ్యాపించడంతో హరితారెడ్డి, శివ, గోపి అక్కడికక్కడక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన సాయితేజారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ప్రమాద సమాచారంతో మృతుల కుటుంబాలు తల్లడిల్లాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాయితేజారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని తానా సభ్యులకు ఫోను చేసి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. మృతదేహాలను సకాలంలో స్వగ్రామాలకు తరలించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రాజుపాళెంలో విషాదం



గోపి (ఫైల్‌ఫొటో)

ఓజిలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అమెరికా ప్రమాదంలో ఓజిలి మండలం రాజుపాళేనికి చెందిన తిరుమూరు గోపి మృతి చెందడంతో స్థానికంగా విషాదం నెలకొంది. గోపికి 2021 మేనెల 5న నెల్లూరుకు చెందిన అపర్ణతో వివాహం జరిగింది. ఈమె ప్రస్తుతం నెల్లూరులోనే ఉన్నారు. ఈ నెల 27న భర్త వద్దకు వెళ్లేందుకు అన్నీ సిద్ధం చేసుకుని ఉన్నట్లు గోపి తలిదండ్రులు తెలిపారు. కోట మండలం కొక్కుపాడు గ్రామానికి చెందిన గోపి తలిదండ్రులు రవీంద్ర, సుదర్శనమ్మ 25 ఏళ్ళ కిందట రాజుపాళెంకు వచ్చి హోటల్ వ్యాపారంలో స్థిరపడ్డారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా స్థిరపడిన కొడుకు మృతి చెందటంతో తల్లడిల్లిపోతున్నారు. మృతదేహం వచ్చేందుకు మరో మూడు, నాలుగు రోజులు పడుతుందని బంధువులు తెలిపారు.



SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బెరం బ్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 25.10.2024, వేలం వేయు చిరునామా: SHRIRAM FINANCE LIMITED, D NO.1 416A,1ST FLOOR ,ICS ROAD GUDUR ,TIRUPATHI DIST -524101

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
GUDRBPJ2404110002	RAPURU VENKATESWARLU	GUDRBPJ2404130002	MODDU AVINASH
		NDPETPJ2404080004	SEKHAR PAIPURI

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ P BABU** ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 15.10.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 25.10.2024, వేలం వేయు చిరునామా: SHRIRAM FINANCE LIMITED, D. NO. 5 184, 1ST FLOOR, UPSTAIRS HERO SHOW ROOM ,GNT ROAD, SULLURPET TIRUPATHI DIST 524121

లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు	లోన్ ఎకౌంట్ నం	ఖాతాదారు పేరు
SLRPTPJ2306300001	SUBRAHMANYAM THOKALA	SLRPTPJ2307140002	SUBRAHMANYAM THOKALA

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ P BABU** ను సంప్రదించవచ్చు. సమయా భావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 15.10.2024 — సం/- అధీకృత అధికారి
స్థలం : నెల్లూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గిడ్డయ్య

భాకరాపేట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోమౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఎంపీడీవో గిడ్డయ్య సూచించారు. వార్డు సభ్యులు, ఉపసర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పారిశుధ్యం నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణపై క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్టు తయారు చేసి మార్కెటింగ్ చేసి పంచాయతీని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చన్నారు. ఈవోపీఆర్ఆర్డీ సోమశేఖర రెడ్డి, కార్యదర్శులు మదనమోహన రాజు, స్వచ్ఛ భారత్ కో-ఆర్డినేటర్ గిరిబాబు, లోకమూర్తి పాల్గొన్నారు.

పల్లె పండుగ నిధులతో అభివృద్ధి పనులు


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి

చంద్రగిరి, అక్టోబరు 16: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పల్లె పండుగలో ఏడు పంచాయతీలకు రూ.2 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయన్నారు. మురుగు కాలువల నిర్మాణం, పాడైన రోడ్ల మరమ్మతులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షం కారణంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి స్థాయిలో సమావేశానికి హాజరు కాలేదు. తహసీల్దార్ శివరామసుబ్బయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీవో శేఖర్, కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు, ఎంపీటీసీలు బోస్ చంద్రారెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, రాజయ్య, మాదవరెడ్డి, సర్పంచులు అగరాల భాస్కర్‌రెడ్డి, వెంకటయ్య, రాగినిసాగర్, పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి రెయిన్ కోట్ల వితరణ



చంద్రగిరి, అక్టోబరు 16: స్థానిక పంచాయతీలో పారిశుద్య కార్మికులకు, సిబ్బందికి టీడీపీ నాయకుడు మునిరత్నం రాయల్ రెయిన్ కోట్లు అందజేశారు. చంద్రగిరి పంచాయతీలో సుమారు 80 మంది కార్మికులు పనిచేస్తున్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు సహకారంతో రూ.35 వేల రూపాయలు విలువ గల రెయిన్ కోట్లను సర్పంచ్ రూపా రామ్మూర్తి చేతుల మీదుగా అందజేశారు. పంచాయతీ ఈవో మహేశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నరకచతుర్ధశి సెలవును పునరుద్ధరించాలి


వర్షంలో ప్లకార్డు ప్రదర్శిస్తున్న మహేష్

తిరుపతిరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నరకచతుర్ధశి పర్వదినాన్ని అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ డేగల ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తిరుపతిలో జోరుగా కురుస్తున్న వర్షంలో నిలుచుని ప్లకార్డును ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో హిందు వ్యతిరేకతతో నరకచతుర్ధశి పండుగ సెలవు రద్దు చేశారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ఈసెలవు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఈమెయిల్ ద్వారా సీఎం, డిప్యూటీ సీఎంలను కోరినట్లు పేర్కొన్నారు.

రుయా చిన్నపిల్లల విభాగంలో హెచ్‌డీఎస్ సభ్యుడి హల్‌చల్

● చైర్మన్ పేరుతో హడావుడి

తిరుపతి(వైద్యం), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): 'ఆస్పత్రి చైర్మన్ వస్తే లెక్క లేదా... చైర్మన్‌కు సిబ్బంది ఇచ్చే గౌరవం ఇదేనా.. ఇలాగే చేస్తే ఉద్యోగాలు ఊడతాయి జాగ్రత్త..' ఈ మాటలు అన్నది ఎవరో కాదండోయ్ ఇటీవల రుయా హెచ్‌డీఎస్ సభ్యుడిగా ఎన్నికైన బండ్ల లక్ష్మీపతి. రుయాలో బుధవారం సాయంత్రం ఆయన పలు వార్డులను తనిఖీ చేశారు. రాత్రి 7 గంటల సమయంలో చిన్నపిల్లల విభాగానికి వెళ్లాడు. సిబ్బంది ఆయన్ను గుర్తించకపోవడంతో సెక్యూరిటీని పిలిచి హెచ్‌డీఎస్ చైర్మన్ తనిఖీకి వచ్చారని డాక్టర్లకు, సిబ్బందికి చెప్పాలని సూచించాడు. సెక్యూరిటీ చెప్పినా ఎవరి పనిలో వారు ఉండటంతో ఆయన ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యారు. 'చైర్మన్ అంటే లెక్క లేదా.. ఉద్యోగంలో ఉండాలని ఉందా లేదా' అంటూ సిబ్బందిపై రుసరుసలాడారు. 'ఆస్పత్రిలో శుభ్రత ఇలాగేనా.. నీళ్లు ఎందుకు రావడం లేదు' అంటూ విరుచుకుపడ్డారు. పారిశుధ్య లోపంపై వివరణ ఇవ్వాలని ఏజెన్సీ నిర్వాహకులను గద్దించాడు. అరగంటకు పైగా ఆయన ఆస్పత్రిలో హల్‌చల్ చేయడంతో ఎవరో పెద్ద సారు వచ్చారని అందరూ ఉలిక్కిపడ్డారు. తీరా ఆయన చైర్మన్ కాదని, సభ్యుడని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు.

ముగిసిన మూలస్థాన ఎల్లమ్మ జాతర




తిరుపతి (జీవకోన), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): 8వ డివిజన్ సుభాష్‌నగర్‌లోని మూలస్థాన ఎల్లమ్మ జాతర ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. నాలుగు రోజులుగా జరుగుతున్న జాతరలో చివరి రోజు అమ్మవారి గెరిగెను ఊరేగింపుగా తీసుకెళ్లి వినాయకసాగర్‌లో నిమజ్జనం చేశారు. జాతరను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తలు పద్మనాభరెడ్డి, మునికృష్ణారెడ్డి, ఎదుభూషణ్‌రెడ్డి, వెంకటలక్ష్మి తెలిపారు.

దొంగ అరెస్టు



తిరుపతి (నేరవిభాగం) అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని ఎమ్మార్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ చిన్నగోవిందు కథనం మేరకు.. జీవకోనకు చెందిన వరదరాజులు పగటి పూట ఆటో నడుపుతూ తాళాలు వేసిన ఇళ్లను గమనిస్తూ ఉంటాడు. గతనెల 28న తిరుపతి రూరల్ ధనలక్ష్మి నగర్ భాగ్యమ్మ ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. బీరువాలో ఉంచిన 17 గ్రాముల బంగారు చైను చోరీ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీఐ చిన్నగోవిందు దర్యాప్తు చేపట్టారు. బుధవారం వైకుంఠపురం ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ వద్ద అరెస్టు చేశారు. అతని నుంచి బంగారు నగలు కుదువ పెట్టిన స్లిప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నేత్రపర్వంగా ఊంజల్‌సేవ



శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఊంజల్‌సేవ నేత్రపర్వంగా సాగింది. ఆలయంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప,దీప నైవేద్యాలు సమర్పించారు. వర్షం కారణంగా ఆలయ ఆవణలో ఊంజల్‌సేవ మండపంలో జరగాల్సిన పూజలు ఆలయ అలంకార మండపంలో నిర్వహించారు.

తెరిపిలేని వానతో ప్రజల అవస్థలు




కోటకాడ పల్లె రోడ్డు మీద ప్రవహిస్తున్న తలకోన ఏరు- మాలవానిచెరువును పరిశీలిస్తున్న అధికారులు- ఎంపీడీవో కార్యాలయంలో వర్షపునీరు

ఎర్రావారిపాలెం/రామచంద్రాపురం/చంద్రగిరి/పాకాల/భాకరాపేట/**తిరుపతిరూరల్/తిరుపతి అర్బన్**, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి); ఎర్రావారిపాలెం మండలంలో వర్షాలకు పలు వాగులు. వంకలు ఏరులు ప్రవహిస్తున్నాయి. బోడేవాండ్లపల్లె- కోటకాడ పల్లె మధ్య తలకోన ఏరు రోడ్డు మీదకు ప్రవహిస్తోంది. ఎర్రావారి పాలెం క్రాస్-బోడేవాండ్లపల్లె మధ్య కప్పలేరు, గాజులేరు ఉన్నాయి. ఈ రెండు ఏరుల్లో కొద్దిపాటి నీరు చేరింది. నెరబైలు-తలకోన మధ్య మూడు వంకల్లో నీటి ఉధృతి పెరిగి రోడ్డ మీదకు రావడంలో అధికారులు రాకపోకలు అధికారులు నిలిపివేశారు. తలకోన వాటర్ ఫాల్స్ నుంచి భారీగా వర్షపు నీరు కిందకు ప్రవహిస్తోంది. రెండు మూడు రోజులుగా వర్షపు నీరు అడవుల గుండా వస్తోంది. పశ్చిమ మండలాల వాగులు, వంకల్లో నీరు ఇంకా చేరలేదు. చెరువులు ఖాళీగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో కూడా చెరువుల్లో నీరు లేకపోవడంతో మాగాణి ఆయకట్టు కింద సాగు బీడుగానే ఉంది. తూర్పు మండలాల్లోని చెరువులు జలకళతో తొణికిసలాడుతున్నాయి. ●రామ చంద్రాపురం మండలంలో మంగళవారం ఉదయం నుంచి భారీగా వర్షం కురుస్తోంది. దీంతో జనజీవితానికి ఇబ్బంది కలిగింది. చిన్నపాటి వ్యాపారాలు చేసుకునే వారు ఇళ్లకే పరిమితమయ్యారు. వరి, వేరుశనగ నూర్పిళ్లకు అంతరాయం ఏర్పడుతోంది. రెండు రోజులుగా వర్షం కురుస్తుండటంతో పశుగ్రాసం కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. పొలాల్లో అక్కడక్కడ నీరు నిలిచింది. ● చంద్రగిరి మండలంలో మంగళవారం నుంచి బుధవారం ఉదయం 8 గంటలకు 7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు 34.8 మి.మీ. వర్షపాతం నమోదయిందని ఏఎస్వో స్వర్ణలత తెలిపారు. మూలపల్లె చెరువు, అరిగిలవారిపల్లె వద్దవున్న మాలవాని చెరువు, కల్‌రోడ్డుపల్లె వద్ద కణితమడుగు చెరువు, నాగపట్ల చెరువు, కల్యాణి డ్యామ్‌లను తహసీల్దార్ శివరామసుబ్బయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీవో శేఖర్, ఇరిగేషన్ ఏఈ హేమాద్రి, సీఐ సుబ్బరామిరెడ్డిలు పరిశీలించారు. ● పాకాల మండలంలో మంగళవారం నుంచి చినుకులు పడుతున్నాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు వర్షపు జల్లులు కురుస్తుండడంతో ప్రజలు ఇళ్లకు పరిమితమయ్యారు. ● చిన్నగొట్టిగల్లు మండలంలో మంగళవారం రాత్రి నుంచి చిరుజల్లులు పడుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు 30 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రెవెన్యూ అధికారులు పర్యటించారు. సీఐ ఇమ్రాన్ బాషా, ఎస్ఐ రాఘవేంద్ర చిన్నగొట్టిగల్లు చెరువు, పడమాలమ్మ చెరువులను పరిశీలించారు. ● తిరుపతి రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద, గాంధీపురం పంచాయతీలో రోడ్లన్నీ వర్షపునీటితో నిండిపోయాయి. స్టాఫ్ క్వార్టర్స్ వద్ద వర్షపునీరు రోడ్డుపైకి చేరడంతో వాహన చోదకులు అవస్థలు పడ్డారు. పుదిపట్ల పంచాయతీలోని ఓ వీధి మార్గంలో వర్షపునీటితో స్థానికులు ఇబ్బంది పడ్డారు. పెరుమాళ్లపల్లెలో వ్యవసాయ పరిశోధనస్థానం మార్గం మధ్యలోని పల్లపు ప్రాంతంలో వర్షపునీరు నిలిచిపోయింది.

ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

తిరుపతి అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మంగళం పరిధిలోని వరద బాధిత కేబీఆర్ నగర్‌లో బుధవారం ఎమ్మెల్యే పులివర్తినాని పర్యటించారు. కల్వర్టు కొట్టుకుపోవడంతో మోకాలి లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లారు. అధికారులతో ఆయన మాట్లాడారు నీటి ప్రవాహం ఆగిన వెంటనే పూర్తిస్థాయి వంతెనను నిర్మించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేరుస్తామని స్థానికులకు చెప్పారు. అన్నివిధాలా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. తుడా క్వార్టర్స్‌లోని పునరావాస కేంద్రాలను తనిఖీ చేశారు. సౌకర్యాలపై ఆరా తీశారు. దుప్పట్లు, ఆహారం పంపిణీ చేశారు.


మోకాలి లోతు నీటిలో కల్వర్టు వద్దకు వెళ్తున్న నాని

కబ్జాదారుల స్వార్థంతో పెద్ద చెరువుకు మళ్లీ గండి



నీటమునిగిన యోగిమల్లవరం- వీవీనగర్‌లో వరదనీటిని పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు


పీవీనగర్‌లో అపార్ట్‌మెంట్‌లోకి చొరబడిన వర్షపునీరు

తిరుచానూరు. అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తమ స్వార్థ ప్రయోజనాల కోసం కబ్జాదారుల పాల్పడిన చర్యలు స్థానిక కాలనీలను నీటితో ముంచెత్తాయి. సుమారు వంద ఎకరాలకు పైగా విస్తీర్ణంలో తిరుచానూరు పెద్ద చెరువు ఉండేది. పద్మావతిపురంలోని ప్రజాప్రతినిధులు ఈ చెరువులో చాలా భాగం కబ్జా చేశారు. రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వదిలేశారు. కొంతకాలంగా భారీ వర్షం వస్తే చెరువునీరుతో తమ కబ్జా ప్లాట్లు మునిగిపోతాయని ఆక్రమణదారులు గుట్టుచప్పుడు కాకుండా పెద్దచెరువుకు గండి కొడుతున్నారు. తాజాగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువునీరు వీవీనగర్, సమీపంలోని కాలనీలు ముంపుబారిన పడ్డాయి. ఉదయానికే ఆపార్ట్‌మెంట్‌లో కూడా ఆరు అడుగులు మేర వరద నీరు చేరింది. స్థానికులు భయాందోళనతో తమ నివాసాల్లో ఉండిపోయారు. చాలా వీధుల్లో వరదనీరు చేరింది. పంచాయతీ సిబ్బంది శాయశక్తుల కష్టపడి తిరుచానూరు చెరువుకు కట్టకు మట్టి వేస్తే కొందరు కబ్జాదారులు రాత్రివేళ తొలగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాగునీటికి కూడా కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం ఉదయం వీవీనగర్‌ను సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పారు. తిరుచానూరు పెద్ద చెరువు నుంచి నీరు బయటకు వెళ్లే సప్లై చానళ్లను పునరుద్ధరించి నీటిని తరలించారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆయన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్పీ సుబ్బరాయుడు వీవీనగర్‌ను పరిశీలించారు. ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక చర్యల్లో పాల్గొనాలని సీఐ సునీల్‌కుమార్‌కు సూచించారు. చంద్రశేఖర్‌రెడ్డికాలనీ, యోగిమల్లవరంలోని పలు కాలనీల్లో వరదనీరు ఇళ్లలోకి చేరింది. రాకపోకలకు ఇబ్బంది కలిగింది. పంచాయతీ కార్యాలయాన్ని సైతం వరదనీరు ముంచెత్తింది. టీడీపీ నేతలు లోతట్టు ప్రాంతాల ప్రజలకు భోజన ప్యాకెట్లు అందించారు. లోతట్టు ప్రాంత ప్రజలను జడ్పీ ఉన్నతపాఠశాలకు తరలించారు.

ఐఐటీ-జేఈఈ, నీట్ మెటీరియల్ సిద్ధం

తిరుపతి విద్య, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కోటా ఐఐటీ-జేఈఈ, నీట్ డిజిటల్ మెటీరీయల్ సిద్ధం చేసినట్లు జేఈఈ, నీట్ ఫోరం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. కోటా జేఈఈ, నీట్-2025కు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఈ మెటీరియల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. మెటీరియల్‌ను వాట్సాప్ ద్వారా పొందగోరు వారు, మరింత సమాచారం కావాలనుకున్న నీట్ విద్యార్థులు నీట్ 25 అని, జేఈఈ వారు జేఈఈ 25 అని టైప్‌చేసి 9849016661కు మెసేజ్ పంపించాలని సూచించింది.

క్రీడా మౌలిక సదుపాయాలకు స్థలం గుర్తించండి

తిరుపతి(క్రీడలు), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి జిల్లాలో 30నుంచి 35ఎకరాల అనువైన స్థలం గుర్తించాలని శాప్ ఎండీ పి.ఎస్.గిరీష కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ చర్యలు ప్రారంభించారు.

నేడు జూకు సెలవు

మంగళం, ఆంధ్రజ్యోతి: తుఫాన్ కారణంగా ఎస్వీ జూపార్కుకు గురువారం సెలవుఇస్తున్నట్లు జూ క్యూరేటర్ సెల్వం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సందర్శకుల సందర్శనార్థం శుక్రవారం తిరిగి జూపార్కు తెరవనున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

పిచ్చాటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పల్లె పండుగలో భాగంగా నీరువాయి గ్రామానికి డ్రైనేజీ కాలువ మంజూరు కావడంతో బుధవారం టీడీపీ నాయకులు భూమిపూజ చేశారు. టీడీపీ నాయకులు డిల్లీ, నీరువాయి సర్పంచు సుప్రియ వెంకటేష్, అరుళ్ ప్రకాష్, శరవణన్, కరివరదన్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే ఈ రోడ్డులో ఇబ్బందులే..


వెంకటంపేట వద్ద సీసీ రోడ్డుపై నిలిచిపోయిన వరద నీరు

చంద్రగిరి, అక్టోబరు 16: చంద్రగిరి పంచాయతీ నుంచి నాయుడుపేట, పూతలపట్టు జాతీయ రహదారిలో వర్షం వస్తే రోడ్డుపైన వరద నీరు నిల్వ ఉంటోంది. చాలాకాలంగా ఈ సమస్య పరిష్కారం కాలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణం నుంచి జాతీయ రహదారి వరకు సిమెంట్ రోడ్డు వేశారు. మార్గమధ్యలో వెంకటంపేట సమీపంలో అప్పటి ఇంజనీర్ల పర్యవేక్షణ లోపంతో రోడ్డు లోతట్టు ప్రాంతంగా ఏర్పడింది. సిమెంట్ రోడ్డు చదరంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డుపై వరద నీరు నిలిచిపోతోంది. ఆ దారిలో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వస్తోందని, దోమలు వృద్ధి చెందుతున్నాయి స్థానికుల అనేక సార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఈదారిలో నిత్యం కర్ణాటక, తమిళనాడుల నుంచి తిరుమలకు భక్తులు కాలినడకన వస్తుంటారు. రోడ్డుపై వర్షపు నీటి వలన ఆనీటి మడుగులోనే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుంది.

ముక్కంటి ఆలయ భద్రతపై సమీక్ష


సూచనలిస్తున్న ఈవో ఆజాద్

శ్రీకాళహస్తి, అక్టోబరు, 16(ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయంలో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు అధికారులు సమీక్షించారు. ఈ మేరకు బుధవారం ఆలయ పరిపాలన భవనంలో ఈవో చంద్రశేఖర్ ఆజాద్, ఆక్టోపస్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ఆలయంలో ప్రస్తుతం అమలు చేస్తున్న భద్రతా చర్యలపై సమీక్షించారు. అలాగే మరింత పటిష్ఠపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నాగ భూషణ్‌యాదవ్, 1 టౌన్ పోలీసుల అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిసేవలో పన్నీరు సెల్వం



తిరుమల, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వం బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. ఆయనకు రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆయన తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

ఎర్రావారిపాలెం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి); చల్లకుంట హరిజనవాడకు చెందిన విద్యార్థిని అదృశ్యమైంది. బాలిక తండ్రి సునీల్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం. అన్నమయ్య జిల్లా గాలివీడు కస్తూర్బా బాలిక విద్యాలయంలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని దసరా సెలవులకు సొంతూరు నెరబైలు వచ్చింది. ఈ నెల 12న ఇంటి నుంచి బయటకు వెళ్ళిన బాలిక తిరిగి రాలేదు. కుమార్తె జాడ కోసం బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగు వారిని విచారించారు. ఆచూకీ లేక పోవడంతో బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాధితులకు అండగా ఉంటాం

తిరుచానూరు. అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తిరుచానూరులోని యోగిమల్లవరంలో బుధవారం కురిసిన భారీవర్షానికి కాలనీ జలమయం అయింది. భారీఎత్తున వరద నీరు చేరింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి బుధవారం రాత్రి యోగిమల్లవరం చేరుకుని స్థానికులకు భరోసా ఇచ్చారు. సహాయక చర్యలు చేపట్టాలని నేతలకు సూచించారు.

స్థానిక భక్తులపై ఆంక్షలు తగదు

శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరా లయంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి స్థానిక భక్తులపై అధికారులు ఆంక్షలు విధించడం సరికాదని తిరుపతి పార్లమెంట్ తెలుగురైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు అన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ స్థానిక భక్తులు ఆధార్‌కార్డు తీసుకుని పీఆర్వో కార్యాలయంలో చూపించి అనంతరం దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు చెబుతున్నా రన్నారు. ఇలాంటి ఆంక్షలు స్థానిక భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయన్నారు. అధికారులు పునరాలోచించుకుని స్థానిక భక్తులకు దర్శనాలు కల్పించాలని కోరారు.

నెల రోజులుగా జాడలేని 108 అంబులెన్స్

● తీవ్ర ఇబ్బందులు పడుతున్న చంద్రగిరి మండల ప్రజలు

చంద్రగిరి, అక్టోబరు 16: నియోజకవర్గ కేంద్రంలో నెల రోజులుగా 108 అంబులెన్స్ జాడ కనిపించడంలేదు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ప్రధానంగా రెండు పూతలపట్టు, నాయుడుపేట, తిరుపతి, మదనపల్లె జాతీయ రహదారులున్నాయి. ఈమార్గాల్లో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. దీంతో గతంలో మండలానికి రెండు 108 అంబులెన్స్ వాహనాలను కేటాయించారు. అంబులెన్స్ యాజమాన్యం ఈ మండలానికి ఒక అంబులెన్స్ సరిపోతుందని భావించింది. రెండో అంబులెన్స్‌ను మరో చోటకు కేటాయించింది. ఇప్పుడు ఉన్న ఒక్క అంబులెన్స్ కూడా కనిపించడంలేదు. రోడ్డు ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులు ప్రవేటు వాహనాల్లో ఆసుపత్రికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రయివేట్ వాహనాన్ని ఏర్పాటు చేసుకోవల్సి వస్తోంది. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే తిరుపతి, భాకరాపేట, పాకాల, రామచంద్రాపురం నుంచి అంబులెన్స్‌లు రావాల్సి వస్తుంది. ఈవాహనాలు రావాలన్నా ఎక్కువ సమయం పడుతోంది. ఈ అంబులెన్స్ కోసం ఎదురుచూసి విసిగి ప్రవేటు వాహనాల్లో ఆసుపత్రులకు వెళ్ళుతున్నారు. ఇటీవల తొండవాడ సమీపంలో ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ హిదయతుల్లాకు కాలు విరిగింది. ప్రమాదం జరగగానే ఆటో డ్రైవర్ పరారయ్యాడు. స్థానికులు 108 అంబులెన్స్ వాహనానికి ఫోన్ చేసినా ఎంత సేపటికీ రాలేదు. దీంతో సంఘటనా స్థలానికి వెళ్ళిన కానిస్టేబుల్ చిరంజీవి క్షతగాత్రుడ్ని అదే ఆటోలో చంద్రగిరి ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకొచ్చారు. ఇలాంటి సంఘటనలు నెల రోజుల్లో ఎక్కువగా జరిగాయి. అధికారులు స్పందించి 108 అంబులెన్స్ వాహనాన్ని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.


అంబులెన్స్ లేక ఆటోలో క్షతగాత్రుడి తరలింపు

రెండు రోజుల్లో సమకూర్చుతాం

ఇటీవలే బాధ్యతలు చేపట్టాను. ఇక్కడి అంబులెన్స్ తరచూ మరమ్మతులకు గురవుతుంది. రిపేర్ చేయడంలో ఆలస్యం అయింది. అత్యవసరము ఉన్నపుడు, పక్క కేంద్రాల నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండు మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తాం.

-సంజీవరెడ్డి, జిల్లా మేనేజర్, 108 అంబులెన్స్ వాహనం

రెండు అంబులెన్స్‌లు అవసరం..

రెండు అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలి. మండలంలో రెండు జాతీయ రహదారులు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళేందుకు ఏడు రహదారులు ఉన్నాయి. ఒక అంబులెన్స్ జాతీయ రహదారుల్లో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలకు, మరొకటి గ్రామీణ ప్రాంతాల వారికి అవసరమవుతుంది.

-పులిపాటి హేమాద్రి, ఏజీ పల్లె




వర్షంలోనూ చెత్త తొలగిస్తున్న పారిశుధ్య కార్మికుడు - ఇంట్లోకి ప్రవేశించిన నీటిని బయట పోస్తున్న మహిళలు





విశ్వనాథనగర్‌లో ఇళ్లలోకి ప్రవేశించిన వర్షపు నీరు

వెంకటేశ్వరకాలనీకి వరద ముప్పు

తిరుపతి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తిరుపతి కరకంబాడి రోడ్డులోని వెంకటేశ్వరకాలనీకి వరద ముప్పు పొంచి ఉంది. కాలనీలోని ఆరవ లైను చివరిలో అటవీ ప్రాంతం నుంచి నీరు జోరుగా ప్రవహిస్తోంది. గతంలో ఎగువనున్న రణధీరపురం గ్రామ పంచాయతీ నుంచి వర్షపు నీరు వెంకటేశ్వరకాలనీ, హౌసింగ్ భూపాల్‌కాలనీ మీదుగా కరకంబాడి రోడ్డు దాటేది. అటవీ శాఖ తమ విస్తీర్ణం వరకు ఎత్తైన గట్టును నిర్మించింది. ఈ క్రమంలో కాలువ పూడిపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉంటోంది. కొందరు గట్టును తవ్వేడంతో సప్తగిరికాలనీ మీదుగా దిగువకు ప్రవహిస్తున్నాయి. కట్ట తెగిపోతుందేమోనని స్థానికులు భూపాల్‌కాలనీకి ఉత్తరంగా ఉన్న గట్టును తొలగించి నీటిని కిందికి వదిలారు. దీంతో భూపాల్ కాలనీ వాసులతో గొడవ చోటుచేసుకోవడంతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అక్కడికి చేరుకుని సమస్య పరిష్కరించాలని తహసీల్దారు భాగ్యలక్ష్మి, ఎంపీడీవో రామచంద్రలను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుంకర చిన్నరెడ్డిబాబు, మల్లెల నాగరాజు, వార్డు మెంబరు మల్లెల కవిత, ఏసుపాదం, రమేష్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

జూపార్కులో జంతువులకు ప్రమాదం లేదు

మంగళం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వర్షాల వల్ల ఎస్వీ జూపార్కులోని జంతువులకు ఎలాంటి ప్రమాదమూ లేదని క్యూరేటర్ సెల్వం తెలిపారు. గతంలో భారీ వర్షాల ప్రభావంతో ఎన్‌క్లోజర్‌లో వరదనీరు చేరి జంతువులకు ఇబ్బంది కలిగిందని, పునరావృతం కాకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేశామని పేర్కొన్నారు. జంతువుల రక్షణకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

మన సంస్కృతికి ఆధారం వైఖానసాగమం



తిరుపతి(కల్చరల్), అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతికి ఆధారం వైఖానసాగమోక్త అర్చనా విధానమని మైసూరు మహారాజ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సత్యనారాయణ అన్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వైఖానసాగమోక్త అర్చనం అనే అంశంపై అంతర్జాల సదస్సు బుధవారం ప్రారంభమైంది. సత్యనారాయణ మాట్లాడుతూ లోక క్షేమానికి ఆగమాలు ఉపకరిస్తాయని తెలిపారు. ఇందులో ఆలయాల నిర్మాణం మొదలు ప్రాయశ్చిత్తం వరకూ వేదమంత్రాలతో ఉంటాయన్నారు. ఆచార్య గుల్లపల్లి శ్రీరామకృష్ణమూర్తి, ఆచార్య రజనీకాంత్ శుక్లా మాట్లాడారు. సభా సంచాలకులుగా ఆచార్య వేదాంతం శ్రీవిష్ణు భట్టాచార్య వ్యవహరించారు. కంచి కామకోటి పీఠం స్వామి విజయేంద్ర సరస్వతి ఆన్‌లైన్లో అనుగ్రహభాషణ చేశారు. వర్సిటీకి చెందిన వైఖానస ఆగమ ప్రముఖులు దీవి రాఘవ దీక్షితులు, అర్చకం వెంకటరమణ, ఏవీ రమణాచార్యులు హాజరయ్యారు. ఆచార్య పిటిజి రగురామానుజాచార్యుల వందన సమర్పణతో సభ ముగిసింది.

20న బాక్సింగ్, చెస్ జట్ల ఎంపిక

తిరుపతి(క్రీడలు), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బాక్సింగ్, చెస్ జిల్లా జట్లను ఈనెల 20న ఎంపిక చేయనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎస్.జయరామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు తిరుచానూరు జడ్పీహైస్కూల్లో బాక్సింగ్, 9.30గంటలకు బైరాగిపట్టెడలోని ఎంజీఎం హైస్కూల్లో చెస్ ఎంపిక పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 9, 10 తరగతి, ఇంటర్ చదువుతున్న బాలబాలికలు మాత్రమే అర్హులని తెలిపారు. పదవ తరగతి మార్కుల జాబితా, స్టడీ, ఆధార్ జిరాక్సులు తీసుకురావాలని, మరిన్ని వివరాలకు 9393621004ను సంప్రదించాలని కోరారు.



వరద ప్రాంతాల్లో పోలీసుల సహాయక చర్యలు

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాం

మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సుగుణమ్మ, కార్పొరేటర్ అనిత

తిరుపతి (జీవకోన), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ముంపు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. ఎర్రమిట్ట, పెద్దకాలువ పక్కన ఉన్న కాలనీని కార్పొరేటర్ అన్నా అనితతో కలిసి ఆమె పరిశీలించారు. ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే మున్సిపల్ కార్పొరేషన్ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు దంపూరి భాస్కర్, మధుసూదన్ నాయుడు, శేఖర్‌యాదవ్, హేమంత్‌రాయల్ పాల్గొన్నారు.



అమెరికన్ బార్ వద్ద పొంగుతున్న మ్యాన్‌హోల్

పొంగిన కాలువలు

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొర్లగుంట సమీపంలో పెద్దకాలువ నిండిపోవడంతో నీరు రోడ్లపైకి చేరింది. తిరుమల బైపాస్ రోడ్డులో టీఎంఆర్ కల్యాణ మండపం వద్ద వర్షపు నీటితో నిండిపోయింది. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కరకంబాడి రోడ్డులోని అమెరికన్ బారు వద్ద ప్రధాన రోడ్డులో మ్యాన్‌హోల్ పొంగి పొర్లింది. అశోక్‌నగర్‌కాలనీ పూర్తిగా జలమయమవుతోంది. ప్రధాన వీధుల్లో నీరు చేరింది.

రేపు జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ రాక

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ చైర్మన్ ఎం.వెంకటేశన్ శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ది ప్రొహిబిషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ యాజ్ మాన్యువల్ స్కావెంజర్ అండ్ రీహాబిలిటేషన్ యాక్ట్ 2013 అమలుపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. 18న తిరుపతికి చేరుకుని, రాత్రి ఇక్కడ బస చేస్తారని తెలిపారు. 19న తిరుమల శ్రీవారి దర్శించుకుని మధ్యాహ్నం 12 గంటలకు తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్, కార్యదర్శితో పాటు సఫాయి కర్మచారి నాయకులు, పారిశుధ్య కార్మికులతో తుడా సమావేశ మందిరంలో కలుస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు రుయాస్పత్రిలో పారిశుధ్య కార్మికులు, నాయకులతో సమావేశమవుతారని తెలిపారు. 20వ తేదీ ఉదయం ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారని కలెక్టర్ తెలిపారు.

తెలుగు గంగ నేలపాలు



తిరుపతి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మంగళం ఆర్టీవో కార్యాలయం నుంచి శెట్టిపల్లె రైల్వేగేటు వరకు విస్తరణ రోడ్డులో తెలుగుగంగ నీరు వృథాగా పోతోంది. పైపులైనుకు అక్కడక్కడా గాలి మరలను అమర్చారు. సరఫరాలో ఒత్తిడి అధికంగా ఉన్న సమయంలో ఇలా నీరు వృథాగా పోతోందని, నివారణకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

శస్త్ర చికిత్సకు అనస్థీషియా ప్రధానం

తిరుపతి(వైద్యం), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శస్త్ర చికిత్సలకు అనస్థీషియా ప్రధానమైందని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీకుమార్ అన్నారు. ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని స్విమ్స్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కుమార్ మాట్లాడుతూ 1846కు ముందు మత్తు ఇవ్వకుండా శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేదన్నారు. విలియమ్స్ థామస్ గ్రీస్ మార్టన్ అనే వైద్యుడు మొదటిసారిగా గొంతుకు ఈథర్ మత్తు మందు ఇచ్చి శస్త్ర చికిత్స చేశారన్నారు. అప్పటి నుంచి ఏటా అక్టోబరు 16న అనస్థీషియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అనస్థీషియా విభాగాధిపతి అలోక్ సమంత్రే, వైద్య విభాగాధిపతులు ముక్తేశ్వరయ్య, శ్రీహరిరావు, రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ఇండోర్ స్టేడియానికి మహర్దశ



ఇంజనీర్లతో సమావేశమైన రవినాయుడు

తిరుపతి(క్రీడలు), అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): చంద్రగిరిలోని ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని శాప్ చైర్మన్ ఎ.రవినాయుడు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'క్రీడారంగం పురోగమించేనా' అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. బుధవారం శ్రీనివాస క్రీడా సముదాయంలో ఇంజనీర్లు, కాంట్రాక్టర్‌తో సమీక్షించారు. ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయని ఇంజనీర్లు తెలపగా మిగిలిన వాటికి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జనవరి నాటికి పూర్తి చేసి, సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా చూడాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇతర ప్రాంతాల క్రీడా సముదాయాల వివరాలు, అంచనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్, ఇంజనీర్లు బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, హనుమంతరావు, కాంట్రాక్టర్ వెంకటయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
Looking for Professional Chef's Thirupathi Biryani Master, Breakfast fast and meals Chef.Serving boys and girls.Contact Number: 91210 20303
AJT - 4396

CHANGE OF NAME
I,R VENKATESH (Old Name) S/o R.Janardhan Naidu, R/o 1-24/5, Srinivasappuram, Padmavathi Puram, Near Saibaba Temple, Tirupati, Tirupati Dt., A.P. Have changed my name to RANGINENI VENKATESH
AJT - 4395

WANTED
Tele Sales Persons from Tirupati with experience, willing to work hard required for a Temporary Project. Contact: 85009 60577
AJT - 4387

TOLET
Tirupati, L.S.Nagar, Near Vidyanagar Colony, 1st & 2nd Floors 3 BHK. Rent 25,000 top Floor Single room and car parking facilities Cont. : 98852 14247
AJT - 200560

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ సెటిల్‌మెంట్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించండి: 7382114647
AJA - 198095

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నష్టపోయిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి





టీవీఎస్ షోరూం సర్కిల్ వద్ద - వర్షంలోనూ విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు - పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద..

వీధులే ఏరులైన వేళ

లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు - స్తంభించిన జనజీవనం

తిరుపతి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరం చిత్తడైంది. వీధులన్నీ నదులను తలపించేలా నీరు ప్రవహించాయి. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ బురదమయమైంది. బస్టాండులో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తడిసిముద్దయ్యారు. బస్టాండు ఆవరణలో నీరు నిల్వ చేరాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల ఆవరణలో నీరు చేరడంతో బకెట్లతో తోడుతూ కనిపించారు. మురికి కాలువలు పొంగిపొర్లడంతో తిరుమల బైపాస్ రోడ్డు, లక్ష్మీపురం కూడలి, రేణిగుంట రోడ్డు, కరకంబాడి రోడ్డు, పలు కాలనీల్లో జోరు నీటి ప్రవాహం కనిపించింది. కొండ ప్రాంతం నుంచి నీరు ఉధృతంగా ప్రవహించడంతో కరకంబాడి రోడ్డులో రాళ్లుతేలాయి. సీసీ, బీటీ మినహా వీధులన్నీ గుంతలమయమయ్యాయి. అక్కడక్కడ చెట్లు కూలిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. వెస్ట్ చర్చ్, ఈస్ట్ పోలీస్‌స్టేషన్, ఆర్సీ రోడ్డు అండర్ బ్రిడ్జిల వద్ద ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలను దారి మళ్లించారు. శెట్టిపల్లె రోడ్డు మరింత ధ్వంసమైంది. మంగళం పరిధిలోని కేటీఆర్ నగర్ మార్గంలో కల్వర్టు కొట్టుకుపోయింది. నివాసాలను నీరు చుట్టుముట్టడంతో ప్రజలను తుడా క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. చెన్నాయగుంట మొరవ ఉధృతంగా ప్రవహించింది. వాణిజ్య సముదాయాలు ఖాళీగా కనిపించాయి.




వెంకటేశ్వరకాలనీ ఆరవ వీధిలో జోరుగా పారుతున్న ఊట - చేపలు గోని సంచిలో నింపుకొని వస్తున్న స్థానికులు



మొరవపారుతున్న చెన్నాగుంట

మురిపిస్తున్న మొరవ

తిరుపతి అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాలకు మంగళం పరిధిలోని చెన్నాయగుంట చెరువు మొరవపోతోంది. ఇది ప్రధాన రహదారి సమీపంలో ఉండడంతో స్థానికులు ఆసక్తిగా వీక్షించారు. నిండుకుండను తలపిస్తున్న చెరువు, మొరవ ఉధృతి శబ్దం, ఎదురేగి దూకుతున్న చేపలు లాంటి దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.


IN THE COURT OF THE 4th ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI
1.A.No 87 / 2024
I.A.No 1 / 2022
O.S.NO:80 / 2015
M/S. Sai Plaza (regd. Firm) rep. by its.Managing partner Y. Chowdeswaramma w/o Y.V. Subba Reddy resinding at 4-74/1/4B Velmatre Plaza. Padmavathipuram, Tirupati rep by its G.P.A. Holder Y.V.Subba Reddy. Tirupati ...Petitioner/Plaintiff
V/s
Atthuru Ramakrishna Reddy s/o Siddha Reddy, Business man residing at 10-8-75/G/2. Shivaji Nagar, R.C. Road, Tirupati ...Respondent/Defendant
NOTICE TO RESPONDENT/ DEFENDANT
The Plaintiff/Petitioner filed the above petition under order 9 rule 9 to restore the I.A.No. 1/2022 in O.S.No 80/2015 against you in the suit and the petition is posted to **01-11-2024** at 10.30 A.M in the above court for your appearance and raise any objections either in person or through advocate otherwise the matter will be decided on the records available in the case.
Hearing Date: 01-11-2024
KESARLA CHANDRA SEKHAR
Advocate for Plaintiff, Tirupati



లక్ష్మీపురం సర్కిల్‌లో జోరుగా ప్రవహిస్తున్న వర్షపు నీరు

ఆ మార్గాల్లో ఆర్టీసీ బస్సులు బంద్

తిరుపతి(ఆర్టీసీ), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయి. అప్రమత్తమైన ఆర్టీసీ యంత్రాంగం ఆయా మార్గాల్లో బస్సుల రవాణాను తాత్కాలికంగా రద్దు చేసింది. సీతకాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో తిరుపతి-గుడిమల్లంకు మిట్టమీదకండ్రిగ మార్గంలో నడుపుతున్నారు. సూళ్లూరుపేట నుంచి కొరిడి, పేర్నాడు, వేనాడు, సూళ్లూరుపేట-మీజూరు, శ్రీకాళహస్తి-పెరిమిడి, పాలచూరు, కాళంగి, సత్యవేడు-శ్రీకాళహస్తి, వెంకటగిరి-ఉడమలపాడు మార్గాల్లో 24 బస్సులు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.



లోపలా గొడుగు పట్టాల్సిందే



తిరుపతి రుయాస్పత్రి బయటే కాదు.. లోపలా వర్షానికి రోగులు ఇబ్బంది పడ్డారు. పలు వార్డుల్లోని భవనాలు శిథిలదశలో ఉండటంతో వర్షానికి వాటిల్లో నుంచి నీరు కారి నేలంతా తడిసి ముద్దయింది. రోగులు, వారి సహాయకులూ తడిచారు. వార్డుల్లో నుంచి వచ్చే క్రమంలోనూ, పరీక్షలకోసం బయటకు వెళ్లేటపుడు.. ఆస్పత్రికి వెళ్లే సమయంలో వానకు ఇబ్బంది పడ్డారు. ప్రధానంగా ఓపీ, ఎంఎం, ఎఫ్ఎస్, వార్డుల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపించింది.

- తిరుపతి(వైద్యం), ఆంధ్రజ్యోతి

రెక్కే..ఇంతుంటే!

ఓజిలి సమీపంలో పెద్దపరియ క్రాస్ రోడ్డు దగ్గర జాతీయ రహదారి మీద నిలబడివున్న ఈ రైలంత లారీని దారిన పోయేవాళ్లంతా ఆగి మరీ చూశారు. ఏ రాకెట్టునో లారీ మోసుకుపోతోందేమో అని కళ్లింత చేసుకున్నారు. తీరా ఆరా తీస్తే.. అది విండ్‌మిల్‌లో ఉండే ఒక రెక్క మాత్రమే. రెక్కే ఇంతుంటే కరెంటును పుట్టించే ఆ గాలిఫ్యాను ఇంకెంత ఉంటుందో అని విస్తుపోయారు.

- ఓజిలి, ఆంధ్రజ్యోతి





కొండూరుపాళెం వద్ద సముద్ర ముఖద్వారాలు

పాలకుల నిర్లక్ష్యం మత్స్యకారులపాలిట శాపంగా మారింది. సముద్ర ముఖద్వారంలో మేట వేసిన పూడికను తీయకపోవడం వల్ల వేలాది మంది ఉపాధికి ముప్పు వాటిల్లింది.

- సముద్ర ముఖద్వారంలో పేరుకుపోతున్న మేట
- పులికాట్‌లో తగ్గిపోతున్న నీటిమట్టం
- తరిగిపోతున్న మత్స్య సంపద
- పూడిక తీయక ఉపాధి కోల్పోతున్న జాలర్లు

సముద్ర ఘోష

వాకాడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కొండూరుపాళెం, పూడిరాయదొరువు సముద్ర ముఖద్వారం వద్ద లోతు కనీసం 10 నుంచి 15 అడుగులు ఉండాలి. ప్రస్తుతం 5 అడుగుల లోతు మాత్రమే ఉంది. ఇందువల్ల పడవలు సముద్రంలోకి వెళ్లేందుకు వీలు కావడం లేదు. ఇక్కడ పడవలు చిక్కుకుపోతున్నాయి. పడవలు సముద్రంలోకి వెళ్లకపోతే చేపలవేట సాధ్యం కాదు. కొండూరుపాళెం, తూపిలిపాళెం మత్స్యకార గ్రామాల నుంచి బకింగ్‌హాం కెనాల్‌లో మూడు కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తే సముద్ర ముఖద్వారం వస్తుంది. మార్చి నెల నుంచి సెప్టెంబరు, అక్టోబరు దాకా ముఖద్వారం వద్ద ఇసుకమేట వేస్తుంటుంది. ఎక్కడ ఎంత లోతు, మెరక ఉందో అంచనా వేయడం కష్టం. దీంతో మేట వేసిన ప్రాంతాల్లో మరపడవలు చిక్కుకుపోయి దెబ్బతింటున్నాయి. నాయకులకు, అధికార్లకు ఈ సమస్య గురించి మత్స్యకార్లు చెప్పుకుంటూనే ఉన్నారు. జగన్ ప్రభుత్వంలో సాగరమాల అంటూ హడావుడి చేసి మాయ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది గనుక ఇప్పుడైనా పూడిరాయదొరువు, కొండూరుపాళెం వద్ద హార్బర్ ఏర్పాటుచేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఈ ప్రతిపాదన ఏమైంది?

రాయదొరువు వద్ద ముఖద్వారాలు లోతు తీయాలని కేంద్ర జల సంఘం నిపుణుల కమిటీ 2015లోనే సిఫారసు చేసింది. ఇందుకు రూ.48 కోట్లు ఖర్చు అవుతుందని కూడా ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

జగన్ మాయ

సాగరమాల ద్వారా 160 కోట్లతో పూడిరాయదొరువు వద్ద హార్బర్ ఏర్పాటు చేసేందుకు మరొక ప్రతిపాదన వచ్చింది. కేంద్ర ప్రభుత్వ హైలెవల్ కమిటీ, జాతీయ తీరప్రాంత పరిశోధన సంస్థ, ఎండోమర్ కోస్టల్ హైడ్రాలిక్ డైరెక్టర్లు ఈమేరకు నివేదికలు తయారు చేశారు. పూడిరాయదొరువు వద్ద సముద్రంలోకి 2 కిలోమీటర్లు పొడవు, 400 మీటర్లు వెడల్పు, 12 అడుగుల లోతు ఉండేలా గోడలను నిర్మించాలని సూచించారు. ఇందువల్ల పెద్ద ఓడలను కూడా నిలుపుకునేందుకు వీలుంటుందని పేర్కొన్నారు. 2022లో జగన్ ప్రభుత్వం పెద్ద హడావుడే చేసింది. పనులు ప్రారంభిస్తున్నామంటూ ప్రకటించారు. అంగుళమైనా ముందుకు తీసుకువెళ్లలేదు. జాలర్ల ఓట్ల కోసం ఆర్భాటపు ప్రకటనలు చేసి చేతులెత్తేశారు.

- **పులికాట్ విస్తీర్ణం:** ఆంధ్రప్రదేశ్‌లో 400కి.మీ., తమిళనాడులో 61కి.మీ.
- వాకాడు, చిల్లకూరు, కోట, సూళ్లూరుపేట, తడ మండలాల్లో ఉన్న మర పడవల సంఖ్య: 362.
- చేపల వేట ఉపాధిగా గల కుటుంబాలు: 60వేలు.

తమిళ జాలర్లతో గొడవలు

ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాల పరిధిలో ఉన్న పులికాట్ సరస్సులో మనవైపు సముద్ర ముఖద్వారాలకే ఈ సమస్య అంతా. ముఖద్వారాలు పూడిపోవడంతో పులికాట్ సరస్సులో నీటిమట్టం కూడా తగ్గిపోతోంది. మత్స్య సంపద వృద్ధి కాదు. ఇదే తమిళనాడు పరిధిలోని ముఖద్వారాలు తెరుచుకొని ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమిళనాడు ప్రభుత్వం పూడిక తీత పనులు చేపడుతూ ఉంటుంది. దీంతో ఆ ప్రాంతంలో నీరు పుష్కలంగా ఉంటుంది. ఇందువల్ల తమిళ జాలర్లు ఏడాది పొడవునా వేట సాగిస్తున్నారు. ఆంధ్ర పరిధిలోనే సరస్సు అధికభాగం ఉన్నా మన జాలర్లకు ఉపాధి కరువవుతోంది. పూడిరాయదొరువు, కొండూరుపాళెం ప్రాంతాల వద్ద లోతు తక్కువగా ఉండటంతో వేట సమయంలో ఆంధ్ర జాలర్లను తమిళ జాలర్లు అడ్డుకుంటూ ఉన్నారు. ఇందువల్ల తరచూ ఘర్షణలు కూడా చోటు చేసుకుంటున్నాయి.



తిరుమల ఘాట్‌లో విరిగి పడిన కొండచరియలు



తిరుమల ఘాట్‌రోడ్డులోని చివరిమలుపు వద్ద పడిన కొండచరియలు

తిరుమల, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): వరుస వర్షాల నేపథ్యంలో తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌రోడ్డులోని మూడుప్రదేశాల్లో బుధవారం కొండచరియలు విరిగిపడ్డాయి. వర్షపు నీటిలో బాగా నానిపోయిన కొండచరియలు 15వ కిలోమీటరు, హరిణి ప్రాంతం, భాష్యకార్ల సన్నిధి ప్రాంతాల్లో పడ్డాయి. అయితే సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో వీటిని ఎక్స్‌కవేటరు, ట్రక్కులు, ట్రాక్టర్ల సహాయంతో వేగంగా తొలగించారు. పైగా రోడ్డుకు పక్కభాగాల్లోనే పడటంతో వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. మరికొన్ని ప్రదేశాల్లోనూ కొండచరియలు విరిగిపడే అవకాశాలున్నట్టు గుర్తించిన అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. అక్కడ కూడా కొండచరయిలు విరిగిపడే వెంటనే స్పందించి తొలగించేలా అప్రమత్తంగా ఉన్నారు. ఇక, జీఎన్సీ, అలిపిరి వద్ద వాహనదారులను భద్రతాసిబ్బంది అప్రమత్తం చేసి ఘాట్‌రోడ్లలోకి అనుమతిస్తున్నారు. ఇక, తిరుమలలో బుధవారం విడతలవారీగా కురిసిన వర్షంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. దర్శనానికి వెళ్లే సమయంలోను.. దర్శనం పూర్తి చేసుకుని ఆలయం వెలుపలకు వచ్చాక తడుస్తూనే వెళ్లారు. కొందరు గొడుగుల్లో, మరికొందరు తమ వద్దనున్న వస్త్రాలు కప్పుకుని వెళ్లారు. చలి కూడా పెరిగింది. భారీ వర్షాల నేపథ్యంలో పాపవినాశనం, శ్రీవారిపాదాల మార్గాలను టీటీడీ మూసివేసింది. బుధవారం ఉదయానికి తిరుమలలోని ఐదు డ్యాముల్లో 250 లక్షల గ్యాలన్ల నీరు చేరింది.

నేడు శ్రీవారిమెట్టు మార్గం మూసివేత

భారీ వర్షాల నేపథ్యంలో తిరుమలకు నడిచివచ్చే మార్గాల్లో ఒకటైన శ్రీవారిమెట్టు మార్గాన్ని టీటీడీ గురువారం మూసివేయనుంది. భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈనిర్ణయం తీసుకుంది. వర్షాలు అధికంగా కురిసిన నేపథ్యంలో ఆమార్గంలో వరదనీరు అధికంగా ప్రవహిస్తుంది. ఈక్రమంలో టీటీడీ గురువారం ఒక్కరోజు తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయం తీసుకుంది.

కొండ చరియలపై ప్రత్యేక నిఘా

ఘాట్ రోడ్లలోని కొండచరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలని టీటీడీ ఈవో శ్యామలరావు ఆదేశించారు. బుధవారం ఆయన అధికారులతో వర్చువల్ సమావేశాన్ని నిర్వహించారు. విపత్తుల నిర్వహణ ప్రణాళికలపై చర్చించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కొండచరియలపై ప్రత్యేక నిఘా ఉంచి ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తగా జనరేటర్ల కోసం డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ, సీవీఎస్వో శ్రీధర్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



గొడుగుల్లో వెలుతున్న భక్తులు



మంగళవారం స్వర్ణముఖి నది ఇలా..

స్వర్ణముఖి నదికి జలకళ

శ్రీకాళహస్తి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్వర్ణముఖి నది జలకళ సంతరించుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం పక్కన స్వర్ణముఖి నది మంగళవారం వరకు మురుగు నీటితో కళావిహీనంగా దర్శనమిచ్చింది. రెండురోజుల పాటు ఎడతెరపిలేకుండా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో బుధవారం మధ్యాహ్నం నుంచి స్వర్ణముఖి నదిలో నీరు చేరింది. సాయంత్రానికి నదిలో జలకళ సంతరించుకుంది.



బుధవారం.. పెరిగిన నీటిమట్టం

128 మద్యం దుకాణాలు ప్రారంభం

- సాయంత్రం నుంచి స్టాకు కేటాయించిన అధికారులు



తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బుధవారం సాయంత్రం వరకు 128 మద్యం దుకాణాలు ప్రారంభించారు. తిరుపతి డివిజన్ పరిధిలో 141కి 66, గూడూరు డివిజన్ పరిధిలో 86కి 62 షాపులు తెరిచారు. వీటికి సాయంత్రం నుంచి మద్యం స్టాకు కేటాయించారు. మూడు గంటల పాటు దాదాపు 30 శాతం దుకాణాల్లో మద్యం విక్రయాలు జరిగాయని అధికారులు చెప్పారు. సోమవారం నాటి లాటరీ విధానంలో 227 మద్యం దుకాణాలను కేటాయించగా.. సాయంత్రానికి 225 మద్యం దుకాణాలకు లైసెన్సు ఫీజు కట్టారు. రాజకీయ ఒత్తిళ్లతో మిగతా రెండింటికి కట్టలేదు. కొత్త పాలసీ ప్రకారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలు తెరచి ఉంచుతారు. డిజిటల్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరిస్తున్నారు. మద్యం విక్రయాలపై రెండు శాతం సెస్ విధిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మొత్తంలో నార్కోటిక్ నియంత్రణ చర్యలు, డీ అడిక్షన్, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ఖర్చు చేస్తారని జిల్లా ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర రెడ్డి చెప్పారు.



అరణియార్‌కు పెరుగుతున్న వరద

పిచ్చాటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో అరణియార్ రిజర్వాయర్‌కి అరుణానది నుంచి గంటకు 1660 క్యూసెక్కుల నీరు చేరుతుంది. దీంతో బుధవారం సాయంత్రానికి 20.6 అడుగుల మేరకు నీటిమట్టం చేరింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 31 అడుగులు కాగా 29 అడుగుల మేరకు నిల్వ చేస్తారు. దీంతో రిజర్వాయర్‌లో 1.85 టీఎంసీల నీరు చేరుతుంది. బుధవారం సాయంత్రం డీఎల్‌పీవో ప్రభురెడ్డి గ్రామ కార్యదర్శితో కలసి ప్రాజెక్టును పరిశీలించారు.

'కల్యాణి డ్యామ్'కు చేరని నీరు

చంద్రగిరి, ఆంధ్రజ్యోతి: మూడు రోజులుగా మోస్తరు వర్షం కురుస్తున్నా చంద్రగిరి మండలం ఎ.రంగంపేట సమీపంలోని కళ్యాణి డ్యామ్‌లో వరద నీరు చేరలేదు. మూడు రోజుల కిందట 844 అడుగుల నీటి మట్టం ఉందని అధికారులు తెలిపారు. శేషాచలం అడవుల్లో విస్తారంగా వర్షాలు పడితేనే డ్యామ్‌లోకి వరద నీరు వస్తుందన్నారు.

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తిరుపతి పరిధిలో మోటారు సైకిళ్ల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని బుధవారం వెస్ట్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఆరు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వెస్ట్ సీఐ రామకృష్ణ కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం చిక్‌బల్లాపూర్ జిల్లా నిమ్మకాయలపల్లికి చెందిన మేకలప్ప సాయి ప్రకాష్ కొర్లగుంట మారుతీనగర్‌లో కాపురమున్నాడు. సులభ సంపాదనకు ఆశపడి దొంగతనాలకు అలవాటుపడ్డాడు. స్విమ్స్, రుయా, వివిధ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన మోటారు సైకిళ్లు చోరీ చేసి, విక్రయించి సొమ్ము చేసుకునేవాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు మొదలుపెట్టారు. బుధవారం తిరుపతి సైన్సు సెంటరు వద్ద సాయి ప్రకాష్‌ను అరెస్టు చేశారు. అతని నుంచి రూ.5 లక్షల విలువ చేసే ఆరు మోటారు సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

రుయాలో పాలియేటివ్ కేంద్రం ప్రారంభం

తిరుపతి(వైద్యం), అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వృద్ధులకు, క్యాన్సర్ బాధితులకు ఇంటి వాతావరణాన్ని తలపించేలా చక్కటి సదుపాయాలతో రుయాస్పత్రిలో పాలియేటివ్(ఉపశమన సంరక్షణ) కేంద్రాన్ని సూపరింటెండెంట్ రవిప్రభు, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్‌లు బుధవారం ప్రారంభించారు. రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో వృద్ధులకు, క్యాన్సర్ బాధితులకు ప్రత్యేక వైద్యంతో పాటు వారికి ఏ విధమైన వైద్య సహాయం, ఆహారం అందించాలనే దానిపై సహాయకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఆలోచన మంచిదే అయినా ఈ కేంద్రాన్ని శిథిల భవనంలో ఏర్పాటు చేయడం విమర్శలకు తావిస్తోంది. ప్రారంభించిన రోజునే చిన్నపాటి వర్షానికి స్లాబు ఉరుస్తుండడంతో గదుల్లోకి నీరు చేరింది. దీంతో ప్రారంభించేందుకు వచ్చిన నిర్వాహకులు సైతం అవాక్కయ్యారు. ఇందులో వృద్ధులను, క్యాన్సర్ బాధితులను ఉంచి వైద్యం అందిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, పునరాలోచన చేయాలని అధికారులను ఆదేశించారు.





ముక్కంటి ఆలయంలో తగ్గిన రద్దీ

శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయాన్ని దర్శించుకునే భక్తుల సంఖ్య బుధవారం తగ్గింది. ఎడతెరపిలేని జడివానతో శ్రీకాళహస్తికి విచ్చేసే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గారు. దీంతో బుధవారం ఆలయంలో క్యూలైన్లు ఖాళీగా కనిపించాయి.

యేటా ఇదే పరిస్థితి

పూడి వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు



కేవీబీపురం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): యేటా వర్షాకాలంతో తమ గ్రామాలకు ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోతున్నాయని మండలంలోని పోలినాయుడుకండ్రిగ, ఎగువ పూడి, దిగువపూడి, పూడి సీకేపురం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పూడి వంతెన పైనుంచి నీరు ప్రవహిస్తోంది. ఈ వర్షం ఇలాగే కొన సాగితే మట్టి వంతెన కాస్తా కొట్టుకుపోతుంది. అధికారులు స్పందించి వంతెన ఏర్పాటుకు కృషి చేయాలని పూడి గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి తహసీల్దార్ మునిరత్నం మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో సిబ్బందిని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేశామని చెప్పారు.

మా ప్రాంతంలో మద్యం దుకాణాలు వద్దు



వినతిపత్రం ఇస్తున్న స్థానికులు

వరదయ్యపాళెం, అక్టోబరు 16: తమ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు వద్దని స్థానికులు బుధవారం నిరసన తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. గోపాలరావుకాలనీ, వరదయ్యపాళెం హరిజనవాడవాసులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హరిజనవాడ సమీపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండటం వలన అక్కడ కూడా మద్యం దుకాణానికి అనుమతి వద్దని కోరారు. సత్యవేడు ఎక్సైజ్ సీఐ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ... ఎవరికి పర్మనెంట్ లైసెన్సులు మంజూరు కాలేదని ప్రస్తుతానికి ప్రొవిజన్ మీదనే మద్యం విక్రయాలు జరుగుతాయన్నార్.

సత్యవేడులో దంచికొట్టిన వాన



సత్యవేడు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ ఎఫెక్ట్‌తో ఉదయం నుంచి ఎడ తెరపి లేకుండా వర్షం కురవడంతో పలుచోట్ల వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులకు నీరు వచ్చి చేరడంతో జలకళ సంతరించుకుంటున్నాయి. ఎడ తెరపి లేని వర్షలతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. పట్టణంలో ప్రధాన వీధులన్నీ చిత్తడిగా మారాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు బంగాళఖాతంలో కేంద్రీకృతమైన తుపాను తమిళనాడులోని పొన్నేరి, సూళూరుపేట మధ్య తీరం దాటనుందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో తుపాను ప్రభావం మండలంపై ఎక్కువగా ఉండనుందని అప్రమత్తంగా ఉండాలంటూ కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

విడవని వాన



దొరవారిసత్రం మినమనమూడి రైల్వే అండ్ బ్రిడ్జి వద్ద నీరు చేరడంతో రాకపోకలను నిలిపివేసిన పోలీసులు

గూడూరు/చిల్లకూరు/డక్కిలి/పెళ్లకూరు/సూళ్లూరుపేట/దొరవారిసత్రం/నాయుడుపేట/కోట/ఓజిలి/బాలాయపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారడంతో రెండురోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం విడతల విడతలుగా మోస్తరు జల్లులు కురిశాయి. గూడూరు మండలంలో పలు గ్రామాల రోడ్లలో వర్షపునీరు నిల్వ చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. గూడూరు చెరువుకు కొద్దిగా నీరు చేరింది. రాగిచెరువు సమీపంలో ఇళ్లలోకి నీరు చేరకుండా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు చర్యలు చేపట్టారు. చిల్లకూరులోని లోతట్టు ప్రాంతమైన దశరధరామయ్య ఇంటిలోని వర్షపునీరు చేరింది. రెవెన్యూ అధికారులు ఇంటిలోని నీటిని మోటారు సాయంతో బయటకు పంపే ఏర్పాటు చేశారు. ఏరూరు గ్రామంలోని రోడ్డుపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ● తుఫాన్ కారణంగా చిల్లకూరు మండలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో గోపి చెప్పారు. బుధవారం వరగలి క్రాస్‌రోడ్డు సమీపంలోని లోతట్టు ప్రాంతమైన వైఎస్సార్ కాలనీలో వర్షపునీరు నిల్వ చేరకుండా తహసీల్దారు శ్రీనివాసులు యంత్రాల సాయంతో కాలువ తీయించారు. తిప్పగుంటపాళెం సమీపంలోని ఉప్పుటేరు నీటిమట్టాన్ని ఎంపీడీవో గోపి పరిశీలించి స్థానికులకు సూచనలు అందజేశారు. ● డక్కిలి మండలంలో మూడు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. వెలుగొండల నుంచి వర్షపునీరు చెరువుల్లోకి వచ్చి చేరుతోంది. వర్షాల వల్ల ఎక్కడా ఇబ్బందులు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకొన్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు చెప్పారు. కైవల్యా నదికి భారీగా వర్షపు నీరు చేరుకోవడంతో మాటుడుగు చప్టాపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం 32.4 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ తెలిపారు.

కలవకూరు చెక్‌డ్యాంకు పోటెత్తిన వరద
7 మండలాలకు రాకపోకలు బంద్

పెళ్లకూరు మండలంలోని పలు ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. కలవకూరు చెక్ డ్యాంకు వరదనీరు పోటెత్తి చప్టాపై పారుతుండడంతో అధికారులు ఆ మార్గంలో రాకపోకలు నిలిపి వేశారు. తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, ఎస్‌ఐ నాగరాజు ఆధ్వర్యంలో దారికి ఇరువైపులా ట్రాక్టర్ ట్రాలీలను అడ్డుగా పెట్టి ముళ్ల కంపలు ఏర్పాటు చేశారు. దీంతో పెళ్లకూరు, బాలయ్యపల్లి, నాయుడుపనేట, ఓజిలి, వెంకటగిరి, తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండల పరిధిలోని అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదే మార్గంద్వారా మేనకూరు సెజ్‌కు వెళ్లే కార్మికులు రవాణా సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. ఇక పెళ్లకూరు మండలంలోని పునబాక, పెరుమాళ్లపల్లి, అక్కగారిపేట గ్రామాలు జలమయం కావడంతో మూడు పూరిళ్లు కూలిపోయాయి. కానూరురాజుపాలెంలో ఉన్న వలస కూలీలకు సచివాలయ భవనంలో పునరావాసం కల్పించారు. మూడురోజులుగా మండలంలో 249 మి.మీ వర్షం పడగా బుధవారం ఒక్కరోజే 181 మి.మీ వర్షం కురిసింది. చెన్నప్ప నాయుడుపేట, నందిమాల, చెంబేడు, మోదు గులపాలెం గ్రామాల్లో ఎల్డిపైర్లు నీటమునిగాయి.

సూళ్లూరుపేటలో 220.4 మి.మీ

సూళ్లూరుపేటలో బుధవారం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలతో పాటు పట్టణంలో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. నెర్రికాలువ, పుచ్చాకాలువలకు వర్షపునీరు చేరింది. ఇలుపూరు - మంగళంపాడు మధ్య నున్న దొండ్లకాలువ పైకి ఒక అడుగు పాటు వర్షపునీరు చేరింది. ఇప్పటి వరకు ఎటువంటి ప్రమాదం లేకపోయిన ఆర్డీవో కిరణ్మయి నేతృత్వంలో అధికారులు ఎప్పకప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తహసీల్దారు నరసింహా రావు దొండ్లకాలువతో కాళంగి నదిని పరిశీలించి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. కోటపోలూరు రైల్వే అండర్ బిడ్జిలో నీరు చేరడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. మన్నారు పోలూరు మార్గంలో చీపురుగుంట నీరు పొంగడంతో రోడ్డుపై నీరు చేరింది. వట్రపాలెం నుంచి 12మంది ని స్థానిక బాలికల ఉన్నత పాఠశా లలోని పునరావాస కేంద్రానికి తరలించారు. సూళ్లూరుపేటలో 220.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. ● దొరవారిసత్రం మండలంలో మంగళ వారం సాయంత్రం నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకు 112.8 మీ.మీ, అప్పటినుంచి సాయంత్రం వరకు 66.8 మీ.మీ వర్షపాతం నమోదైంది. వర్షాలతో చెరువులు, కాలువలకు జలకళ సంతరించు కొంది. ఎల్డి వరి పొలాల్లో వర్షపునీరు చేరింది. దొరవారి సత్రం, మేలుపాక, మినమనమూడి, అయ్యపాళెం, పోలిరెడ్డిపాళెం రైల్వే వంతెనల కిందకు వరద నీరు చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలను ఎస్‌ఐ అజయ్‌కుమార్ నిలిపి వేశారు. తహసీల్దారు శైలాకుమారి లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ● నాయుడుపేట మండలంలో మూడు రోజులుగా వర్షం విడతలు విడతలుగా కురు స్తూనే ఉంది. బుధవారం మామిడి కాలువకు వర్షపునీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తోంది. పొలాల్లోకి నీరు చేరింది. మండలంలో తుఫాన్ ప్రభావంతో ఇప్పటి వరకు ఎటువంటి నష్టం జరగలేదని తహసీల్దారు గీతావాణి తెలిపారు.

పొంగిన బకింగ్‌హాం కెనాల్

కోట మండలంలోని గోవిందపల్లిపాళెం, శ్రీనివాసత్రం సముద్రతీరంలో అలజడి పెరిగింది. బీకర శబ్దాలతో అలలు ఎగిసిపడుతున్నాయి. గూడలి వద్ద స్వర్ణముఖి, మామిడి కాలువ నదిలోకి వరదనీరు చేరుతోంది. పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగిపోయాయి. కోటలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పునరావాసులకు తహసీల్దారు జయజయరావు, ఎంపీడీవో వేణు, సీసీఎఫ్ ప్రతినిధి మల్లికార్జున్‌రావు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. నార్త్ గిరిజన కాలనీ, కోటమ్మ గిరిజన కాలనీ, శ్రీలక్ష్మమ్మ గిరిజన కాలనీల్లో టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు మధుయాదవ్, ఎంపీటీసీలు షంషుద్దీన్, సురేష్ మోహన్‌తో పాటు ఎంపీడీవో వేణు, పంచాయతీ కార్యదర్శులు పర్యటించి స్థానికులకు భరోసా కల్పించారు. ● ఓజిలి మండలంలో తుపాను ప్రభావం పెద్దగా లేదు. బుధవారం ఉదయం 8 గంటలకు మండలంలో 85.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. రోజంతా విరామం ఇస్తూ వర్షం కురిసింది. రెండు రోజులుగా కురిసిన వర్షం ఎలిదిపైర్లకు జీవం పోసిందని రైతులు అంటున్నారు. చెరువులు, పంట కాలువలకు అతి కొద్ది స్థాయిలోనే వర్షపు నీరు చేరింది. ● బాలాయపల్లి మండలంలో బుధవారం కుండపోత వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడంతో జనజీవనం స్తంభించిపోయింది. తహసీల్దార్ శ్రీనివాసులు నిండలి సమీపాన ఉన్న కైవల్యానదిని పరిశీలించారు. ఎంపీడీవో వినీల్ కుమార్ హస్తకావేరి, కామకూరు గ్రామాల్లో పర్యటించి గిరిజనులతో మాట్లాడారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఇబ్బంది పడకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ మోహన్ రాజు ఉన్నారు.







నాయుడుపేటలో వర్షపునీటితో చెరువులా సాయిబాబా గుడివీధి - సూళ్లూరుపేట: కోటపోలూరు రైల్వే బిడ్జి కింద వరద నీరు - డక్కిలి మండలంలో మాటుమడుగు వద్ద వాగు ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు







వెంకటగిరి పట్టణంలోని కాంపాళెం వద్ద గొడ్డేరువాగు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కురుగొండ్ల - తడలోని పునరావాస కేంద్రంలో బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ - కోటలోని బాలికల ఉన్నత పాఠశాలలో పునరావాసులకు బిర్యాని ప్యాకెట్లు అందజేస్తున్న తహసీల్దారు, ఎంపీడీవో

పుత్తూరు వార్తలు

తుఫాను తాకిడి ప్రాంతాల పరిశీలన



పైడిపల్లి కాజ్‌వేను పరిశీలిస్తున్న ఆర్డీవో

పుత్తూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఆర్డీవో రామోహ్మనరావు సిబ్బందితో పర్యటించారు. తడుకు, పైడిపల్లి, పిళ్లారిపట్టు వద్ద ప్రవహిస్తున్న అరుణానది కాలువలను తహసీల్దారు వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించి ప్రవాహం తగ్గుముఖం పట్టేవరకు ప్రజలను నదిని దాటకుండా చూడాలని ఆదేశించారు. మండలంలో బుధవారం ఒక్కరోజే మధ్యాహ్నం వరకు 47 శాతం వర్షపాతం నమోదైందని తహసీల్దార్ తెలిపారు. తిరుమలకుప్పం హరిజనవాడలో నాలుగు ఇళ్లు వర్షానికి దెబ్బతినడంతో ఆ కుటుంబాలను పాఠశాలకు తరలించారు. మున్సిపాలిటీ పరిధిలోని రాచపాలెం గ్రామానికి వెళ్లే అండర్‌బ్రిడ్జిలో వర్షపు నీరు నిలిచి పోవడంతో మధ్యాహ్నం వరకు రాకపోకలకు అంతరాయం కలిగింది.

వరద బాధితులకు ఆర్థిక సాయం



మంత్రికి చెక్కు అందిస్తున్న విజయబాబు

పుత్తూరు టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విజయవాడ వరద బాధితులకు స్పార్క్ కంటైనర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు ద్వారా రూ.లక్షను అందించారు. చిత్తూరు జిల్లాలోని గుడిపాల మండలంలో ఉన్న ఈ కంపెనీ అందించిన చెక్కును బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు విజయబాబు అందించారు.

సిమెంటు రోడ్డు నిర్మించండి

పుత్తూరు టౌన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండల పరిధిలోని తడుకు పంచాయితీ, ఎగువ గూలూరు దళితవాడకు సీసీ రోడ్డు వేయాలని స్థానిక దళితులు, దళిత సంఘ నాయకలు నందయ్య ఆధ్వర్యంలో బుధవారం దళితవాడలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నందయ్య మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా దళితవాడ సీసీ రోడ్డుకు నోచుకోకపోవడంతో, ప్రజలు చిన్న పాటి వర్షానికి సైతం అవస్థలు పడుతున్నట్లు గుర్తు చేశారు. దీని గురించి పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను విన్నవించుకున్నా ఫలితం లేదని వాపోయారు. దళితవాడలో చిన్నపిల్లలు, విద్యార్థులు, మహిళలు, వృద్దులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. నిరసన తెలిపినా వారిలో మునికృష్ణ, పుష్పరాజు, బాబు, కౌసల్య, రామయ్య, భాను, కల్యాణమ్మ, సుశీల, విశాల్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్‌బ్రిడ్జిలో నీరు


రాకపోకలకు అంతరాయం



బ్రిడ్జి వద్ద అధికారులు

పుత్తూరు టౌన్, అక్టోబర్ 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని తడుకు పంచాయతీ ఎగువ గూళూరు, దిగువ గూళూరు గ్రామాలకు రాకపోకలు సాగించే రైల్వే అండర్ బ్రిడ్జి నీరు చేరి రాపోకలకు ఇబ్బందిగా మారింది. నీటి తోడడానికి మోటర్లు అమర్చినప్పటికీ వాటిని వినియోగించకపోడంతో 3 అడుగుల మేర నీరు నిల్వ ఉంది. సమాచారం అందుకున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేదని తెలిసింది. దీనిపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఆందోళనకరంగా గూళూరు చెరువు



నిండుకుండలా గూళూరు చెరువు

వడమాలపేట, అక్టోబర్ 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్.బీ.ఆర్‌పురం సమీపంలో ఉన్న గూళూరు చెరువు నీటిమట్టం పెరుగుతూ ప్రమదకరంగా ఉంది. ఇరిగేషన్ పరిధిలో 120 ఎకరాల విస్తీర్ణం కలిగిన చెరువు అడుగు మేరకు నిండితే కలుజు పారే అవకాశం ఉంది. గత ఐదేళ్లుగా సుమారు 490 ఎకరాల మేరకు ముంపు పట్టా భూములు నీటితో నిండి ఉంది. కలుజు పారితే దిగువన ఉన్న దళితవాడ, ఆదిఆంధ్ర వాడలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల అడువుల నుంచి ఒరవ కాలువ ద్వారా గూళూరు చెరువుకు నీరు చేరుతోంది. వర్షం ఇలాగే కొనసాగితే కలుజు పారుతుంది.

దాతలు ముందుకు రావడం అభినందనీయం: పాశం



ఎమ్మెల్యే సునీల్‌కుమార్‌కు చెక్కు అందజేస్తున్న శ్రీరామరక్ష సేవాసంఘం సభ్యులు

గూడూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విపత్తులు సంభవించిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీరామరక్ష కుటీరంలో శ్రీరామరక్ష సేవాసంఘం ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి రూ.25వేలు చెక్కును ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయవాడ బాధితులకు అండగా నిలిచేందుకు నియోజకవర్గం పరిధిలోని పలువురు దాతలు రూ.3కోట్లకు పైగా సీఎం సహాయనిధికి విరాళాలు అందించడం జరిగిందన్నారు. మన ప్రాంతంలో తుఫాను ప్రభావం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పులిమి శ్రీనివాసులు, శ్రీకంటి రామమోహన్ రావు, చిట్టిబాబు, పవన్‌కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, గురుగుహ, శ్యాంసుదరరాజు తదితరులు పాల్గొన్నారు.

పొన్నవోలులో పిడుగుపాటు

చిల్లకూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్నవోలు గ్రామానికి చెందిన పసల కోటయ్య ఇంటికి సమీపంలోని కొబ్బరి చెట్టుపై పిడుగుపడింది. దీంతో సమీపంలోని ఇళ్లలోని విద్యుత్ వైర్లు, టీవీలు కాలిపోయాయి. గోడలు పగుళ్లిచ్చాయి. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ

వెంకటగిరి, సెప్టెంబరు 16: ఎడతెరపి లేని వర్షం కారణంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న కూలీలు, నిరుపేదలకు స్వామి వివేకానంద యువసైన్యం ఆధ్వర్యంలో బుధవారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేజే ప్రకృతి కుమార్ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

పౌష్టికాహారం అందజేత

నాయుడుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట మండలం తిమ్మాజికండ్రిగలో బుధవారం వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం తల్లి, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. తల్లి, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు దాదాపు 200 మందికి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ప్రాజెక్టు కో ఆర్డినేటర్, చిన్నపిల్లల డాక్టర్ మాల్యాద్రి, గైనకాలజిస్టు దీప్తి, జనరల్ ఫిజిషియన్ సంపత్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీజీఎం

తడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎస్పీడీసీఎల్ సీజీఎం ఆదిశేషయ్య తడ సబ్ స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట ఈఈ శ్రీనివాసులు, డీఈఈ శేఖర్, ఏఈ మురళి ఉన్నారు.

పల్లెపండుగ

బాలాయపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మండంలోని పంచాయతీల్లో బుధవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. హస్తకావేరిలో రూ.పది లక్షలు, పిగిలాం పంచా యతీ జార్లపాడులో రూ.పది లక్షలు, కోటం బేడులో రూ.ఎనిమిది లక్షలు, కామకూరులో రూ.ఎనిమిది లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఎంపీడీవో వినీల్‌కుమార్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ మోహన్ రాజు, ఏపీవో మృత్యుంజయరావు, సర్పంచులు మద్దూరు రమణమ్మ, పల్లిపాటి మస్తానమ్మ, నాయకులు మాధవ నాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చేతిబోరుకు మరమ్మతులు

దొరవారిసత్రం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మకండ్రిగ గ్రామానికి డైరెక్ట్ పంపింగ్ వాటర్ స్కీమ్ ఉంది. అయితే కరెంటు లేని సమయంలో తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతుండడంతో టీడీపీ నాయకుడు వేమసాని నాగేంద్ర నాయుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉమామహేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రామయ్య బోరును రిపేరు చేయించారు.

పునరావాస కేంద్రాల పరిశీలన



పునరావాస కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో మనోహర్ గౌడ్

చిట్టమూరు, అక్టోబర్ 16 (ఆంధజ్యోతి): తుఫాన్ నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను బుధవారం తహసీల్దారు ప్రసాద్, ఎంపీడీవో మనోహర్‌గౌడ్ పరిశీలించారు. చిట్టమూరులోని ఎస్సీ వసతి గృహం, గునపాడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహించే అధికారులకు సూచనలు ఇచ్చారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీల్లోనే ఉండాలని, వర్షం వల్ల ఇబ్బందులు ఎదురైతే లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.



మడుగును తలపిస్తున్న చెన్నూరు జగనన్న కాలనీ

వర్షం పడితే జగనన్న కాలనీవాసులకు తిప్పలే



బురదమయంగా కాలనీలోని రోడ్డు

గూడూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీవాసులకు వర్షంపడితే అవస్థలు తప్పడంలేదు. చిన్నపాటి వర్షానికే నివాసగృహాల వద్ద నీరు నిల్వచేరి మడుగులను తలపిస్తుండడంతో పాటు అంతర్గత రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. దీంతో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడాల్సివస్తోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చెన్నూరులోని జగనన్న కాలనీలో గతంలో 113 గృహాలను మంజూరు చేశారు. వీటిలో 73 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం ఈ కాలనీలో 40 కుటుంబాల వరకు నివాసముంటున్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువలను అభివృద్ధి చేయకపోవడంతో చిన్నపాటి వర్షానికే నివాస గృహాల చుట్టూ నీరు నిల్వచేరి ఇబ్బందికరంగా మారుతోంది. అధికారులు స్పందించి కాలనీలో వసతులను మెరుగు పరచాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

వృద్ధులకు రెయిన్ కోట్లు, దుప్పట్ల అందజేత

నాయుడుపేట టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నాయుడుపేట సంజయ్ గాంధీ కాలనీలోని మేరీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బుధవారం రైయిన్‌కోట్‌లు, దుప్పట్లు మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా అందజేశారు.

జోరువానలో ఎమ్మెల్యే పరిశీలన




వర్ష బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబరు 16: పట్టణం సహా మండలం, ఏర్పేడు, తొట్టంబేడు, రేణిగుంట మండలాల్లో బుధవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి జోరువానను సైతం లెక్కచేయకుండా పర్యటించారు. పలు కాలనీల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏర్పేడు మండలం మోదుగులపాళెం వద్దర స్వర్ణముఖి నదిని పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని చెంచులక్ష్మికాలనీలో పర్యటించగా నీరు నిలిచి పోయిందని చెప్పడంతో స్పందించిన ఆయన ఎక్స్‌కవేటర్ రప్పించి నీటిని తొలగించారు. శ్రీకాళహస్తి మండలంలోని టీఎంవీకండ్రిగ గ్రామంలో రైల్వే అండర్ బ్రిడ్జి వరదతో నిండిపోవడంతో అక్కడ అధికారులతో పర్యటించి తగు సూచనలు చేశారు. ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాని ప్రజలకు సూచించారు.

వార్డుల్లో టీడీపీ నాయకుల తనిఖీ

శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తుండటంతో బుధవారం టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ పలు వార్డులను సందర్శించారు. ముఖ్యంగా ఓటేరుకాలువ, గొడ్డేరు, కన్నలికాలువ సహా పట్టణంలోని పలు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే సుధీర్ చిన్న కాలువలు, గొడ్డేరు, కన్నలి కాలువల్లో తదితర కాలువల్లో వ్యర్థాలను శుభ్రం చేయించారన్నారు. దీంతో భారీ వర్షంలో కూడా నీరు రోడ్లపైకి చేరుకుండా సజావుగా వెళుతోందన్నారు.



కాలువలను పరిశీలిస్తున్న విజయకుమార్

విస్తృతంగా సహాయక చర్యలు



రామకృష్ణ కూడలి వద్ద రోడ్డును మూసివేసిన పంచాయతీ అధికారులు

రేణిగుంట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారులు విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఈవోపీఆర్డీ ప్రభురావు, పంచా యతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మంగళవారం రాత్రి నుంచి ప్రజలను అప్రమత్తం చేశారు. వివేకానంద, భగత్‌సింగ్, నక్కల కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో సంత గేటు వద్ద ఉన్న ప్రధాన వంక కాల్వ నీటిని దారి మళ్లించారు.ఎల్లమండ్యం పంచాయతీలో 15 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలిం చారు. అన్నస్వామిపల్లి, రామకృష్ణ కూడలి, కల్లూరు వద్ద వంకలు ఉధృతంగా పారుతుం డడంతో ఆయా ప్రాంతాల్లో రోడ్లను మూసి వేశారు.

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

గుడిమల్లం సీతకాలువ మధ్య రాకపోకలు బంద్




సీతకాలువ వద్ద కంచె వేసిన అధికారులు - చింతలపాళెం ఎస్టీకాలనీలో తహసీల్దారు, ఎంపీడీవో

ఏర్పేడు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రెవెన్యూ, పోలీసు అధికారులు గ్రామాల్లో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. గుడిమల్లానికి వెళ్లే మార్గంలో ఉన్న పెద్దసీతకాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలను నిలిపివేశారు.చింతలపాళెం గిరిజన కాలనీ చెరువుకట్ట కింద ఉండటంతో నీట మునిగింది. సమాచారం తెలుసుకున్న తహసీల్దారు భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం కాలనీలో పర్యటించి స్థానికులను పాఠశాలకు తరలించారు. అలాగే కొత్తవీరాపురం మోదుగుల పాళెం గ్రామాల మధ్య ఉన్న స్వర్ణముఖి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఎనిమిది గ్రామాలకు అధికారులు రాకపోకలను నిలిపివేశారు. గుడిమల్లంలో రైతుల పొలాల్లో విద్యుత్ స్తంభాలు, భారీ వర్షానికి నేలమట్టమయ్యాయి. దీంతో అప్రమత్తమైన ట్రాన్స్‌కో సిబ్బంది పునరుద్ధరణ పనులను చేపట్టారు.

ఆదిమూలంపై ఆరోపణలు అవాస్తవం

పిచ్చాటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆదిమూలంపై వస్తున్న ఆరోపణలు నిజం కావని, ఆయనపై విధించిన సస్పెన్షన్ తొలగించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఏఎంసీ మాజీ ఛైర్మన్, ప్రస్తుత క్లస్టర్ ఇన్‌చార్జి ఇళంగోవన్‌రెడ్డి కోరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే వ్యతిరేక వర్గానికి చెందిన కొందరు పనికట్టుకుని ఆయనపై దుష్ప్రచారం చేశారన్నారు. మాజీ ఎంపీపీలు గోవిందస్వామి, సుబ్రమణి, మురళి, ఎంపీటీసీ సభ్యుడు సెల్వకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పున జడివాన






ముండ్లపూడి ఎస్టీకాలనీలో కాలువను తీస్తున్న దృశ్యం - ఉధృతంగా ఉడమలపాడు, ఎర్రగుడిపాడు వాగులు - చిట్టతూరు వాగును పరిశీలిస్తున్న సీఐ తిమ్మయ్య

శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తూర్పు మండలాల్లో బుధవారం జడివాన కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు విడిచి విడిచి వర్షం వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ఎక్కడికక్కడ అధికారులు చర్యలు తీసుకున్నారు. పలుచోట్ల, వాగులు వంకలు పొంగాయి. రాకపోకల సమయంలో ప్రజలు వాగుల్లోకి వెళ్లకుండా పోలీసుల అధికారులు కట్టుదిట్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో జోరువర్షం కురిసినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాలేదు. అయితే చెంచులక్ష్మి కాలనీలో జయమ్మ అనే మహిళ ఇల్లు నీట మునిగింది. ఆమె కుటుంబంతో పాటు ఇదే కాలనీలో పలువురిని ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. ఇక శ్రీకాళహస్తి మండలంలోని భైరవగిరిజనకాలనీ ప్రజలను వేడాం ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. శ్రీకాళహస్తి మండలంలోని ముళ్లపూడి ఎస్టీకాలనీ వద్ద వాగు పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. ఇదే మండలంలోని ముచ్చివోలు, ఉడమలపాడు, ఓబలాయపల్లి, గంగలపూడి గ్రామాల వద్ద లోలెవల్ కాజ్‌వేలపై నీరు ప్రవహించింది. రూరల్ సీఐ రవినాయక్ సిబ్బందితో కలిసి ఎక్కడికక్కడ రాకపోకలను అదుపు చేశారు. పట్టణంలోని బృందమ్మ కాలనీలో నీరు ఇళ్ల మధ్య స్థాయికి వచ్చింది. 1టౌన్ సీఐ గోపి కాలనీకి చేరుకుని ప్రజలను అప్రమత్తం చేశారు. నీటి మట్టం పెరిగితే వెంటనే బృందమ్మ కాలనీవాసులు పునరావాస కేంద్రానికి రావాల్సింది గా అవగాహన కల్పించారు. ఇక స్వర్ణముఖి నదికి ఎగువప్రాంతం నుంచి బుధవారం సాయంత్రం నీరు చేరడం ప్రారంభమైంది.





కృష్ణాపురంలో నీట మునిగిన వరిపంట - నందనం వద్ద ఉధృతంగా కాజ్‌వే - తడ-శ్రీకాళహస్తి మార్గంలోని సున్నపుకాలువ వంతెనపై వరదనీరు

నాగలాపురం: భారీ వర్షానికి మండల పరిధిలో కృష్ణాపురం, కొట్టకాడుల్లో గత 20 రోజులకు మునుపు నాటిన సుమారు 150 ఎకరాల వరి నీటమునిగింది. పలు చోట్ల రోడ్లు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. అలాగే నందనం గ్రామానికి వెళ్లే మార్గంలోని కాజ్‌వేపై నీరుప్రవాహం ఉధృతం కావడంతో రాకపోకలు స్తంభించాయి. ఎ తహసీల్దార్ హనుమాన్ నాయక్ సిబ్బందితో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు.

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణి, వెస్ట్ వరత్తూరు, నెలవాయి, కనమనంబేడు, కల్లివెట్టు, తలారివెట్టు, వేణుగోపాలపురం, కమ్మవారి కండ్రిగల్లో వరిపంట నీటి మునిగింది. కనమనంబేడులో 450 ఎకరాల్లో వేసిన వెల్లి పైరు నీటి మునిగింది. కాళంగి యేరు , చీకటి కాలువ, పంది కాలువ, కారణి యేరు, ఏడుగండ్ల వారధులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శ్రీకాళహస్తి - తడ రోడ్డు భారీ వర్షాలతో జలమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎస్‌ఐ విశ్వనాథ నాయుడు గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

వరదయ్యపాళెం: వర్షంతో జనజీవనం స్తంభించింది. అయితే చెరువుల్లోకి నీరు చేరింది. పలు గిరిజనకాలనీలను నీట మునిగాయి. కడూరు క్రాస్ వద్ద కాలువకు గండిపడటంతో స్థానికులు ఎక్స్‌కవేటర్ సాయంతో గండిని పూడ్చారు. అదే విధంగా ఎన్టీఆర్‌కాలనీలో తాత్కాలిక వంతెన దెబ్బతినడంతో అధికారులు మరమ్మతులు చేశారు. శ్రీకాళహస్తి- తడ రోడ్డు నడుమ ఉన్న సున్నపుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మండలంలోని జీజీఆర్ కాలనీవాసులను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి ఏకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు అందజేశారు. సత్యవేడు సీఐ మురళి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. అదే విధంగా ఎంపీడీవో, తహసల్దారు గ్రామాల్లో పర్యటించారు.

నారాయణవనం: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో జనజీవనం స్తంభించింది. సముదా యం గ్రామం వద్ద అరుణానది ఉధృతంగా ప్రవహిస్తుడడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే నీటి ఉధృతికి దారిలో ఉన్న విద్యుత్ స్తంభం నేలకొరిగే పరిస్థితి నెలకొంది.





కడూరు క్రాస్ వద్ద కోతకు గురైన వంతెనకు మరమ్మతులు - ప్రజలకు భోజనం అందజేస్తున్న ఏకం నిర్వాహకులు- సముదాయం వద్ద కాజ్‌వే వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం

ప్రమాదపుటంచులో రంగయ్యగుంట పెద్దచెరువు



కేవీబీపురం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రంగయ్యగుంట పెద్దచెరువు నిండిపోయింది. తూము కట్ట బలహీనంగా ఉండటంతో ప్రత్యామ్నాయంగా కాలువను తవ్వించి నీటిని మళ్లిస్తున్నట్లు ఏఈ బాబు తెలిపారు. సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులు నాయుడు, తెలుగు రైతు మండల అధ్యక్షుడు గోపీనాథ్ రెడ్డి గ్రామస్తులకు చెప్పారు.

సహాయక చర్యల్లో టీడీపీ నేతలు

ఏర్పేడు, అక్టోబరు 16: మండలంలో టీడీపీ నేతలు వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. మునగలపాళెం, గోవిందవరం మధ్య ఉన్న స్వర్ణముఖి నదిలో ముళ్లకంపలను మునగల పాళెం సర్పంచు మంజుభార్గవి, గోవిందవరం భూపతినాయుడు ఆధ్వర్యంలో తొలగించారు. మర్రిమందలోకి ఉధృతంగా ప్రవహిస్తున్న వర్షపునీటిని టీడీపీ నేత గిరిప్రసాద్‌రెడ్డి ఎక్స్‌కవేటర్ సాయంతో మళ్లించారు. అలాగే గుడిమల్లం చెరువుకు చిన్నపాటి గండి పడింది. స్థానిక టీడీపీ నేతలు గిరినాయుడు, సురేష్‌నాయుడు ఎక్సకవేటర్ల సాయంతో పూడ్చారు. ముసలిపేడులో మనోహర్‌నాయుడు, అంకయ్య సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఊంజల్‌సేవ



శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఊంజల్‌సేవ నేత్ర పర్వంగా సాగింది. ఆలయంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. వర్షం కారణంగా ఆలయ ఆవణిలో ఊంజల్‌సేవ మండపంలో జరగాల్సిన పూజలు ఆలయ అలంకార మండపంలో నిర్వహించారు.

డిప్యూటీ సీఎం సారూ.. మీరు హామీ ఇచ్చిన రోడ్డే ఇది!





సీసీఎల్ పరిశ్రమ దగ్గర గుంతలు - డిప్యూటీ సీఎం చెప్పారని రోడ్డుకి ఇరువైపులా మట్టి పోసిన ఫలితం ఇది - పెరిటిపాడు దగ్గర కల్వర్టు పనులు జరుగుతుండటంతో బురదమయం అయిన డైవర్షన్ రోడ్డు

నాయకుల మాటల్లోని ఆవేశానికీ, ఆచరణలోని సత్యానికీ నడుమ ఉండే అగాథానికి సాక్ష్యమే ఈ ఫోటోలు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగస్టు 13న శ్రీహరికోటకు వచ్చినపుడు ఉద్యోగుల ఆవేదనకు స్పందించి నాలుగు రోజుల్లో సిద్ధం అవుతుంది అని ప్రకటించిన రోడ్డు సొగసు ఇది. బీఎన్ కండ్రిగ నుంచి సూళ్లూరుపేట దాకా ముసురు వానలకు బురదమయంగా మారింది.

-బుచ్చినాయుడుకండ్రిగ, ఆంధ్రజ్యోతి

స్థానిక భక్తులపై ఆంక్షలు తగదు



ప్రకాష్‌నాయుడు

శ్రీకాళహస్తి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామిఅమ్మవార్ల దర్శనానికి స్థానిక భక్తులపై అధికారులు ఆంక్షలు విధించడం సరికాదని తిరుపతి పార్లమెంట్ తెలుగురైతు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక భక్తులు ఆధార్‌కార్డు తీసుకుని పీఆర్వో కార్యాలయంలో చూపించి అనంతరం దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు చెబుతున్నారన్నారు. ఇలాంటి ఆంక్షలు స్థానిక భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయన్నారు. అధికారులు పునరాలోచించుకుని స్థానిక భక్తులకు మునపటిలా దర్శనాలు కల్పించాలని కోరారు.

ముక్కంటి ఆలయ భద్రతపై సమీక్ష



సూచనలిస్తున్న ఈవో ఆజాద్

శ్రీకాళహస్తి, అక్టోబరు, 16(ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయంలో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు అధికారులు సమీక్షించారు. ఈ మేరకు బుధవారం అలయ పరిపాలన భవనంలో ఈవో చంద్రశేఖర్ ఆజాద్, ఆక్టోపస్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ఆలయంలో ప్రస్తుతం అమలు చేస్తున్న భద్రతా చర్యలపై సమీక్షించారు. అలాగే మరింత పటిష్ఠ పరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ నాగభూషణ్‌యాదవ్, 1 టౌన్ పోలీసుల అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీరువాయిలో అభివృద్ధి పనులకు భూమి పూజ

పిచ్చాటూరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పల్లె పండుగలో భాగంగా నీరువాయి గ్రామానికి డ్రైనేజీ కాలువ మంజూరు కావడంతో బుధవారం టీడీపీ నాయకులు భూమిపూజ చేశారు. టీడీపీ నాయకులు డిల్లీ, నీరువాయి సర్పంచు సుప్రియ వెంకటేష్, అరుళ్ ప్రకాష్, శరవణన్, కరివరదన్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి ఆదిమూలం



సూచనలిస్తున్న ఎమ్మెల్యే

నాగలాపురం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. బుధవారం ఆయన నాగలాపురం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని నారాయణవనం మండలం తుంబూరు, పాలమంగళం, కెవీబీపురం మండలంలోని పూడి సీకె కాలువ, నాగలాపురం మండలంలోని ద్వారకానగర్, ఊత్తుకోట-సత్యవేడు రోడ్డు కాజ్‌లు కొట్టుకు పోతున్నాయన్నారు. అలాగే వరదయ్యపాళెం, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లో గతంలో భారీ పంట నష్టం వాటిల్లిందన్నారు. గతంలో జరిగిన నష్టానికి అప్పటి ప్రభుత్వం శాశ్వత పనులు చేపట్టక పోవడంతో ఇప్పుడు మళ్లీ ఈ కాజ్‌వేలన్నీ కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి రోడ్లు, చెరువులు కొట్టుకు పోయే ప్రమాదం ఉన్న చోట ఇసుక బ్యాగులు సిద్ధం చేసుకుని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు మురళి, డాక్టర్ శేషాద్రి, రాంప్రకాష్ యాదవ్, ప్రేమా సెల్వకుమార్, శ్యాంవేల్ కుమార్, తెన్నరసు, ఎస్ఎం సురేష్, అన్బు, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి -9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి -9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED
Looking for Professional Chef's Thirupathi Biryani Master, Breakfast fast and meals Chef.Serving boys and girls.Contact Number: 91210 20303
AJT - 4396

CHANGE OF NAME
I,R VENKATESH (Old Name) S/o R.Janardhan Naidu, R/o 1-24/5, Srinivasappuram , Padmavathi Puram, Near Saibaba Temple, Tirupati, Tirupati Dt., A.P.. Have changed my name to RANGINENI VENKATESH
AJT - 4395

WANTED
Tele Sales Persons from Tirupati with experience, willing to work hard required for a Temporary Project. Contact: 85009 60577
AJT - 4387

TOLET
Tirupati, L.S.Nagar, Near Vidyanagar Colony, 1st & 2nd Floors 3 BHK. Rent 25,000 top Floor Single room and car parking facilities Cont. : 98852 14247
AJT - 200560

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(ట్రైన్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డ్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రదించు: 7382114647
AJA- 198095

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

